నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం | అక్టోబర్ 29, 2024 | www.navatelangana.com

పేరుకే... సీసీఐ కేంద్రాలు

- పత్తికొనుగోలులో దళారులదే రాజ్యం
- నల్లగొండలో 22 ప్రారంభానికే పరిమితం
- యాదాద్రి భువనగిరిలో12, ఇంకా ప్రారంభానికి నోచని వైనం
- సూర్యాపేటలో 6 ప్రతిపాదిత కేంద్రాలు
- జాడలేని సీసీ అధికారులు



రైతులు వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టించి ప్రకృతి వైపరిత్యాలకు అడ్డు నిలిచి, చేతికొచ్చిన పత్తి పంటను అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెబుతున్నా ఎక్కడా కిలో పత్తి కూడా నేటి వరకు కొనుగోలు చేయలేదు.పైగా సీసీఐ అధికారుల జాడే కనిపించడం లేదు. కొంతమంది రైతులు తమ అవసరం కోసం దళారులకు అడ్డికిపావుసేరుకు అమ్ముకొని నష్టపోతున్నారు.

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ ఉమ్మడి జిల్లాలో వరి సాగు తర్వాత అత్యంత ఎక్కువ శాతంలో సాగు అయ్యేది పత్తి పంట. ఈ సంవత్సరం ఎప్పుడు వర్షం పడుతుందో.. ఎప్పుడు ఎండ వెళ్తుందో తెలియని సందిగ్ధంలో రైతులు అయోమయానికి గురయ్యారు.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 12 శాతం లోపు తేమ శాతం తక్కువగా ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.7521 పొందవచ్చు. కానీ వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం తేమ శాతం 25 నుంచి 30 వరకు వస్తుంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పత్తి సాగు భారీగానే ఉంది. నల్లగొండలో 5 లక్షలా 46 వేల ఎకరాల్లో 30లక్షలా 52వేల మెట్రిక్ టన్నులు పత్తి రావచ్చని అధికారులు అంచనా వేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో లక్షా 8422 ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. 65 వేలా 23 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. సూర్యాపేట జిల్లాలో పత్తి సాగు 88 వేలా38 ఎకరాల్లో సాగు చేశారు. 5లక్షలా 62 వేల టన్నులు పత్తి రావచ్చని అధికారులు అంచనా వేశారు.

సీసీఐ కేంద్రాల ఏర్పాటు ఇలా...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పత్తి సాగులో అంచనా వేస్తూ ప్రభుత్వం తరపునుంచి పత్తిని కొనుగోలు చేసేందుకు నల్లగొండ జిల్లాలో 22 సీసీఐ కేంద్రాలను ఈనెల 16న లాంఛనంగా ప్రారంభించగా నేటి వరకు సీసీఐ అధికారులు ఒక కిలో పత్తి కూడా కొనుగోలు చేయలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇంకా కొనుగోలు ప్రారంభం కాలేదని డీఎంఓ సబిత నవతెలంగాణతో పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో సీసీఐ 6కేంద్రాలను ప్రతిపాదించి నేటికీ ప్రారంభించలేదు.

దళారులదే రాజ్యం...

ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ అనుకూల పరిస్థితులు రైతులను అతలా కుతలం చేస్తుంటే ఇది అదునుగా భావించి దళారులు ఏకంగా పత్తి సాగు అయ్యే ప్రాంతానికే నేరుగా వెళ్లి రూ.6000 రూపాయలకు అంతకుమించి వందో ,రెండువందలో ఎక్కువ ఇచ్చి తూకంలో మోసంతో కొనుగోలు చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడికి తెచ్చిన విత్తనాలకు కూలీలకు డబ్బులు చెల్లించడం కోసం కొంతమేరకు పత్తిని రైతులు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో దళారులు లాభపడుతున్నారు.

జాడలేని సీసీఐ అధికారులు

ముందస్తుగా రైతులు కొంతమేరకు పత్తిని ఏరి ఇంటి వద్ద ఆరబెట్టుకొని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడం కోసం వెళ్లగా నల్లగొండ జిల్లా లో మునుగోడు, నార్కట్ పల్లి కేంద్రాల్లో ఏ ఒక్క కేంద్రంలో కూడా తేమశాతం తక్కువగా వస్తుందని సాకుతో అధికారులు అందుబాటులో లేరు. దీంతో రైతులు తెచ్చిన పత్తి వెనక్కి తీసుకుపోలేక అదే కేంద్రంలో ఆయా మిల్లులు సూచించిన ధరలకే అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది.



అధికారులు అందుబాటులో లేరు
కొండేటి వేణు. పత్తి రైతు .చెరువుగట్టు నార్కట్ పల్లి మండలం



నేను సాగు చేసిన 12 ఎకరాల పత్తిలో కొంతమేరకు పత్తిని ఏరి ఇంటి వద్ద ఆరబెట్టుకొని నార్కట్ పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలో ఉన్న వరలక్ష్మి కాటన్ మిల్లు అమ్మడానికి వెళ్లాను. అక్కడ సీసీఐ అధికారులు లేరని, దీపావళి తర్వాత కొనుగోలు చేస్తామని ఆ మిల్లు యజమాని పేర్కొనడంతో వెనక్కి వచ్చేశాను. రైతులు. మొదట్లో పండించిన పత్తిని ఏరి దాచిపెట్టుకొని అవసరాల కోసం కొంతమేరకు అమ్మేందుకు వెళ్తే కొనుగోలు చేయకపోవడం బాధాకరం. ఇకనైనా అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.



పరీక్షల ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్
- డీఐఈఓ కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఒక పక్క విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇంటర్ బోర్డు విద్యార్థుల పై పుండు మీద కారం చల్లినట్టు వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ వార్షిక ఫీజులను 100 శాతం పెంచాలనే ఇంటర్ బోర్డు ఆలోచన వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ కమిటీ ప్రభుత్వాని కోరుతుంది. ప్రస్తుతం 500 రూపాయలు ఉన్న ఫీజును 1500 లేదా 1400 రూపాయలు వరకు పెంచాలనే ఆలోచనతో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడాని పునారలోచన చేయాలని కోరారు. రాష్ట్రంలో పరీక్షలు రాస్తున్న 9లక్షల మంది విద్యార్థులకు ఇది భారంగా మారుతుందని తక్షణమే ప్రభుత్వం ఏలాంటి ఫీజును పెంచకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులను దూరం చేయడం కోసం కంకణం కట్టుకొని వ్యవహరిస్తున్నట్టు ఉందన్నారు. తక్షణమే ఫీజుల పెంపు నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి ఇంటర్ బోర్డు కార్యాలన్నీ ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ముస్కురవీందర్, నవదీప్, కిరణ్, సాయి,అంజి, విఘ్నేష్, కళ్యాణ్, వర్షిత్ , జగదీష్,మల్లేష్ రాము,కోటేష్ నాయక్, మహేష్, క్రాంతి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను బలంగా నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ - నిడమనూరు

రాబోయే కాలమంతా ప్రజా పోరాటాల కాలమని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కొరకు బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక ఉచిత హామీలు ఇస్తున్నాయని, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమతున్నాయని అన్నారు. కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం చట్టసభలో లేకపోవడం వల్ల ప్రభుత్వాలు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాయని ప్రజా సంక్షేమాన్ని విస్మరించి భూస్వాములకు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం కాలం నుండి నేటి వరకు పేదల పక్షాన కష్టజీవుల పక్షాన సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు నీతి నిజాయితీ గల వ్యక్తులు క్రమశిక్షణ ఆదర్శం గల వ్యక్తులుగా సమాజంలో కమ్యూనిస్టులు ఎప్పుడు ఉంటారని అన్నారు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు రావాలని అందరికీ తిండి అందరికీ ఇల్లు అందరికీ పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని దానికి విరుద్ధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వాటిని సామాన్య ప్రజలకు అందించడం కోసం నిరంతరంగా కష్టజీవుల పక్షాన సిపిఎం పోరాడుతుందన్నారు. అరులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేసి, అకాల వర్షాలతో పంటలు పడిపోయిన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, అన్ని గ్రామాల్లో ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి ప్రతి గింజ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు కొండేటి శ్రీను , మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ,మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్ ,నల్లబోతు సోమయ్య ,కొండేటి సామంతు ,తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, భాష్పాక సైదులు ,తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలి

- కొనుగోళ్లను వేగవంతం చేయాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని కలెక్టర్ సి.నారాయణ్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తూ జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులుగా మండలాలలో ధాన్యం కొనుగోలు, పత్తి కోనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచవద్దని తెలిపారు. మహిళా శక్తి, ఉపాధి హామీ, ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వంటి వాటిపట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంచార జాతుల సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణలో భాగంగా నవంబర్ 4 న బీసీ కమిషన్ జిల్లాకు రానున్నదని, బీసీ కమిషన్ బృందం ఆరోజు ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సంబంధించి అలాగే అదే రోజు సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులతో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. తిరిమరగిరి సాగర్లో చేపట్టిన భూ సమస్యల పరిష్కార ప్రత్యేక ప్రాజెక్టు కింద ఇదివరకే నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సర్వే, రికార్డుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజావాణి లో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 53 ఫిర్యాదులు రాగా, అందులో రెవిన్యూ కు సంబంధించి 26 ఇతర శాఖలకు సంబంధించి 27ఉన్నాయి.



తెగించి కొట్లాడితేనే బతుకులు మారుతాయి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

బీసీల బతుకులు మారాలంటే బీసీలంతా ఏకమై తెగించి కొట్లాడితేనే బీసీల బతుకులు మారుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అన్నారు. సోమవారం దేవరకొండలో నిర్వహించేటటువంటి బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వెళుతుండగా కొండమల్లేపల్లి పట్టణంలో వివిధ పార్టీలకు చెందినటువంటి నాయకులు, కార్యకర్తలు బీసీ సంఘం నాయకులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాసేపు ఆగి పట్టణంలోని ఎస్వీ కాంప్లెక్స్ ప్రెస్క్లబ్ లో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా, ఉద్యోగపరంగా, విద్యాపరంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీల బతుకులు మారాలంటే ప్రభుత్వాలు జనాభా లెక్కల ప్రకారం రాజ్యాంగాన్ని సవరణ చేసి బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను పెంచే విధంగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ ఉద్యమించి పోరాటం చేయాలని అన్నారు. రాష్ట్రంలో 10% ఉన్నటువంటి అగ్రకులాల నాయకులు రాజ్యాలు ఏలుతున్నారని మన జాతి కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం తరతరాలుగా బీసీలు బాగుపడాలంటే బీసీలకు రిజర్వేషన్ శాతం పెంచేంతవరకు ప్రతి ఒకర పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో తాను బిసి నాయకులను ఏకం చేసుకొని ప్రభుత్వాలపై పోరాటం చేసి కొట్లాడితేనే ఈరోజు విద్యార్థులకు గురుకుల పాఠశాలలు, కళాశాలు చదువుకునే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల వంటివి వస్తున్నాయన్నారు రేపు జరగబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల జనాభా లెక్కల ప్రకారం ప్రజా ప్రతినిధుల స్థానాలు పెంచాలంటే ఇప్పటినుంచే ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలంతా కుల మత భేద తేడా లేకుండా ఏకమై రిజర్వేషన్ల శాతం పెంచేంతవరకు మరో ఉద్యమం చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన లింగం యాదవ్, కోడిదల వెంకటయ్య, బామండ్ల దుర్గయ్య, ఏరుకొండ రాము, శ్రీహరి ,గోపాల చారి, నూతనకంటి ఈశ్వర్, తోటపల్లి కిరణ్, కృష్ణ, రవి వివిధ పార్టీల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని టాకారోడ్డులోగల పేద సిక్కులకు హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన బృందం ఆధ్వర్యంలో ధీరావత్ కాల్యానాయక్ వర్ధంతి నందర్భంగా ధీరావత్ హన్యానాయక్ పేదలకు బియ్యం, ఉప్పు, పప్పు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రమాబాయి, జానకిరాములు, సైదా, పూల్‌టంగ్, జీవన్‌సింగ్, అర్జున్‌సింగ్, తారానింగ్, లక్ష్మీ కౌర్ లీలాకౌర్, చిన్నారులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ ఎస్సైగా వీరశేఖర్



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి సాగర్ ఎస్సైగా కె .వీరశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై శ్రీనివాస్ నాయక్, సిఐగా పదోన్నతి పొంది నలగొండ వీఆర్‌కు బదిలీ అయ్యారు. వీరశేఖర్ గతంలో త్రిపురారం ఎస్సైగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు నాయకులు,. ప్రజలు సహకరించాలని కోరారు.

గుంటూరు గేయవర్షిణికి కళారత్న జాతీయ అవార్డు



నవతెలంగాణ-మిర్యాలగూడ

కళారత్న జాతీయ అవార్డు - 2024గాను సూక్ష్మ చేతి రాత కళాకారిణి గుంటూరు గేయవర్షిణి అందుకన్నారు. ఈ నెల 27న ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 8వ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా అవార్డు అందుకన్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం. గౌతం, రాష్ట్ర కమిటీ సభ్యులు, ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్‌డి.వెంకమ్మ ఏపీ కార్యదర్శి ఎన్.ఫణికుమార్ పాల్గొన్నారు.

డీఏ పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

నవతెలంగాణ- చిట్యాల

పీఆర్‌సీ, డీఏ పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ టీపీయూఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ మండల బాధ్యులు పి.సుధాకర్ రెడ్డి, బి.గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ

బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బీసీ ఆత్మీయ సమ్మేళనంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ .కృష్ణయ్య తో కలసి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

బీసీ కుల గణన విషయంలో రాహుల్ గాంధీ అనుకూలంగా ఉన్నారని, తప్పనిసరిగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు ప్రారంభిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ కులగణన చేపట్టిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు ఆయన తెలిపారు. బీసీల కులగన చేసిన అనంతరమే స్థానిక ఎన్నికలు, మున్సిపాలిటీ ఎన్నికలు, ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని ఆర్ .కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ జాని యాదవ్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శిరాందాస్ కృష్ణయ్య,బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ,బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, భాస్కరాచారి ,కొర్ర రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు.

క్షణం క్షణం..భయం..భయం..!

- కోదాడ జడ్చర్ల, సాగర్ హైదరాబాద్ రహదారిలో ప్రమాద ఘంటికలు
- అతివేగంగా వస్తున్న కార్లు, లారీలు, మట్టిటిప్పర్లు, కంటైనర్లు



నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ హైదరాబాద్, కోదాడ జడ్చర్ల జాతీయ రహదారుల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.. రోజు ఎదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.2020 నుంచి ఇప్పటివరకు 30 ప్రమాదాలు జరిగాయి. ఇందులో లారీలు, కార్ల ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటి వరకు 28 మంది చనిపోయినట్లు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఉంది

హైదరాబాద్ నాగార్జునసాగర్ జాతీయ రహదారిలో మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం,అతివేగం, వాహనాలను ఓవర్ టేక్ చేయడం వల్ల ప్రమాదం జరుగుతున్నాయి.ఏమాత్రం వేమురపాటు ప్రదర్శించిన నిండు ప్రాణాలు గాల్లో దీపంలాగా ఆరిపోతున్నాయి. వాహనాలను తనిఖీలు చేయకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మట్టి టిప్పర్లు, కంటైనర్లు, కార్లు అతివేగంగా వెళ్లడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేవరకు ఎలాంటి భరోసా లేకుండా పోతుంది.

ప్రమాదం జరిగే ప్రాంతాలు

మండలం లో కోదాడ జడ్చర్ల, నాగార్జున సాగర్ పెద్దవూర రహదారిలో పోతునూరు స్టేజీ, సంగారం, పెద్దవూర మండలకేంద్రంలోని స్పిన్నింగ్ మిల్లు, పెద్దవూరచౌరస్త, ముసలమ్మ చెట్టు స్టేజీ,తెప్పల మడుగు స్టేజీ,పెద్దగూడెం, నాయిన వానికుంట, చలకుర్తి ఎక్స్ రోడ్డు,బెట్టేలతండా,దయ్యాల గండి, బుద్ధవనాలు, మండలకేంద్రంలోని చెక్ పోస్టు స్కూల్ జోన్ వద్ద నాలుగు స్కూల్లు వున్నాయి. అక్కడ చెక్ పోస్టు సమీపంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరుగకుండా ఉంటాయాన్ని ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.ఈ ప్రాంతం వద్ద హైవే రోడ్డుకు రావాలన్నా దాటాలన్నా వాహన దారులు బేంబేలెత్తుతున్నారు.ఈ ప్రాంతాల్లో స్కూల్ జోన్ అని పెద్దగా బోర్డు ఏర్పాటు చేయలేదు.తెల్లవారు జామున 3 గంటలనుంచి 7 గంటల సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి.మద్యం, అతివేగం, అజాగ్రత్త,వాహనాలను ఓవర్ టేక్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి వేగంగా పోయే వాహనాలను తెలుసుకోని వేగ నియంత్రణ చేస్తే ప్రమాదాలు కొంతవరకు నివారించచ్చు.

పెద్దహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రమాదకరమైన మలుపులు పైన ఉన్న ప్రదేశాల్లో పోతునూరు, బెట్టేలతండా, సమ్మక్క సారక్క వద్ద మలుపులు ప్రమాదకరంగా మారాయి.మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు సమీపంలోఅనేక ప్రమాదాలు జరిగాయి.దయ్యాలగండి వద్ద మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి.సాగర్ మొదటి ఘాటురోడ్డు వద్దఉన్న మలుపులో అనేక సంఘటనలు జరిగి ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అనేక ఆర్టీసీ బస్సులు వోల్వో బస్సులు ట్రాక్టర్లు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు బైకులు ఢీకొని అనేక మంది మృతి చెందారు. రెండవ ఘాట్ రోడ్డు వద్ద కూడా మలుపు ప్రమాదకరంగా మారింది. పెద్దగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయక చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో సాగర్‌కు వచ్చే పర్యాటక కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. రోజు వందల వాహనాలు, ప్రతిరోజు వేలమంది కార్లు, వాహనాలు, స్కూల్ బస్సులతో వచ్చి విద్యార్థులందరూ సాగర్ పర్యాటనకు వచ్చి వెళుతుంటారు. అయితే హెచ్చరిక బోర్డులు పెద్దగా కనిపించేలా ఏర్పాటు చేస్తే ప్రమాదాలు కొంత నియంత్రణ చేయువచ్చు. అ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గ్రంథాలయాలు ప్రగతికి సోపానాలు

నవతెలంగాణ-కోదాడటౌన్



సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా నియమితులైన వంగవీటి రామారావు గారిని కోదాడ పట్టణంలో సాకే త్ కృష్ణ హాస్పిటల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వంగవీటిరామారావు మాట్లాడుతూ గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలకు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు కాంపిటేషన్ బుక్స్ ఏర్పాట్ల కోసం ప్రతిఒక్కరూ ఇందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పంది తిరుపతయ్య ,చలిగంటి రామారావు, డాక్టర్ హర్షద్, ఆరిఫ్, సాకేత్‌కృష్ణ ఆస్పత్రి నిర్వాహకులు వేమూరికృష్ణ, కందిబండ ఉపేందర్, పందికల్యాణ్, సోమపంగు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

నవతెలంగాణ-నాగారం



రైతులు నాణ్యమైన వడ్ల గింజలను ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని బంగ్లా గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. రైతులు వడ్లను ఆరబోసి తేమ లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. సెంటర్ నిర్వాహకులకు రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, సీసీ రామయ్య ,సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలను వెంటనే తగ్గించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో బీజేపీప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్ట పెడుతున్నారని విమర్శించారు. బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని కార్పొరేట్ శక్తులు ప్రజల సంపదను లూటీ చేస్తున్నారనిఅన్నారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు ,తదితర నిత్యావసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కేరళ సీపీఐ(ఎం) ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందిస్తుందని, దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ కు తేజస్వ పవర్ లాల్ నందకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్ రావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మేకన బోయిన సైదమ్మ, కొప్పుల రజిత, మేకన బోయిన శేఖర్,పులుసు సత్యం, కొదమగుండ్ల నాగేష్, పల్లె వెంకటరెడ్డి, కందల శంకర్ రెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, బుర్ర శ్రీనివాస్,దండ వెంకటరెడ్డి, పాండు నాయక్,నాయకులు ములకలపల్లి రాములు,సిరికొండ శ్రీను,అవిరే అప్పయ్య,వల్లపు దాసు సాయికుమార్, ములుకూరి గోపాల్ రెడ్డి, బాలు నాయక్,కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట



పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం వందలాదిమంది విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకుల విధానాలు మారట్లేదన్నారు. నాలుగేండ్ల నుండి విద్యార్థుల ఉపకార వేతనాలు రూ.6500 కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వ హాయంలో ఉన్న పెండింగ్ అమౌంట్ చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ పది నెలలు అవుతున్నా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. సంక్షేమ వసతి గృహాల మెస్ కాస్మోటిక్ చార్జీలు కూడా బకాయిలు ఉన్నాయని, హాస్టళ్లకు ఉన్న అద్దె భవనాలకు రెంట్లు ఇవ్వలేదని, దీని ద్వారా విద్యార్థులుతీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్, జిల్లా నాయకులు హాళావతి, సంతోష్, షేక్ మీరాజ్, పేరాబాక త్రినాథ్, షేక్ అజీమ్, త్రివేణి , శృతి, స్పందన ,రేవతి, కళ్యాణి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలుపించుకుందాం

నవతెలంగాణ-గరిడేపల్లి



ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటేసీ గెలిపి ంచాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ కోరారు. సోమవారం మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ గడ్డిపల్లి, గరిడేపల్లి, ఆదర్శ పాఠశాల కేజీబీవీ పాఠశాలలో ఓటర్ నమోదు అవగాహన కల్పించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం, కేజీబీవీ కనీస వేతనం, పీఆర్సీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు సీపీఎస్ రద్దుకు టీఎస్‌యూటీఎఫ్ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి,సంఘం సీనియర్ నాయకులు, మండల విద్యాధికారి ఛత్రునాయక్, నాగమణి, సంఘం కార్యకర్తలు ఖాజ,అర్జున్, విజయలక్ష్మిశైలజ, సుహాసిని, సైదమ్మ, రాంబాబు, రవీందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటీఆర్ బంధువులను టార్గెట్ చేయడం అరాచకం

- గృహ ప్రవేశాన్ని రాద్ధాంతం చేయడం హాస్యాస్పదం
- రాజకీయంగా ఎదుర్కోలేకనే దాడులకు పాలడుతుండ్రు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే వారి బంధువులను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ అరాచకాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. జన్వాడ ఫార్మ్ హౌస్, కేటీఆర్ ఇంట్లో పోలీసులు సోదాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహ ప్రవేశ వేడుకను రాద్ధాంతం చేయడం హాస్యాస్పదమన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్ ఇలాంటి దాడులకు పాలడుతూ అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారన్నారు. పోలీసులు చేసిన ఎఫ్.ఐ.ఆర్ మొత్తం అబద్ధాలపుట్ట అని.. అధికారులు ఇచ్చిందోకటి.. వాళ్ళు చేసిందోకటి అని మండిపడ్డారు. రేవంత్ పాలనలో పోలీసులే న్యాయం కోసం రోడ్డెక్కుతున్నారంటే కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత వచ్చిందో అర్థమవుతుందన్నారు. హామీలు అమలు చేయకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు రేవంత్ పై అసంతృప్తితో ఉన్నారన్నారు. కేటీఆర్ బంధువులు ఫంక్షన్లు చేసుకోవద్దా అని ప్రశ్నించారు. ఆ ఫంక్షన్ ను రాజకీయం చేయడం వాళ్ళ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. అసలు అనుమతులు లేకుండానే సోదాలు చేయడం సరికాదన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని, బీఆర్ఎస్‌ను చూస్తేనే కాంగ్రెస్ కి బయమవుతుందని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ప్రజల పక్షాన్నే పార్టీ పోరాడుతుందన్నారు. మళ్ళీ ప్రజాధరణతో అధికారంలోకి వస్తామన్న భయంతోనే కుట్రలు చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు చేసిన బి.ఆర్.యస్ బయపడదన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ జీడీ బిక్షం, పట్టణ, ఆత్మకూరు (ఎస్) మండల అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, తూడి నర్సింహ రావు, మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్, నాయకులు బండారు రాజా, మద్దెల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వకుండా రైతులను దగా చేసిన కాంగ్రెస్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



వానాకాలం రైతు భరోసా ఇవ్వకుండా రైతులను దగా చేసిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆరోపించారు. మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 మంది కార్యకర్తలను బీజేపీ మండల కార్యదర్శి తాళ్లపల్లి మధు ఆధ్వర్యంలో సోమవారం బీజేపీలో చేరగా ఆయన వారిని పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అక్టోబర్ 30వ తేదీ వరకు మాత్రమే సభ్యత్వ గడువు ఉన్నందున కార్యకర్తలందరూ వేగంగా సభ్యత్వాలు పూర్తి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో రణపంగ కృష్ణయ్య, నీలకంఠం సత్యనా రాయణ, సురేష్, ఇంజమూరి పవన్, అనిల్, నగేష్, వెంకన్న, నాగయ్య, రమణయ్య, సైదులు, గోపి, సైదులు, నగేష్, నరసయ్య, లచ్చయ్య, శేఖర్, నగేష్, వీరస్వామి ఉన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, మహిళ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కేసరి శోభారెడ్డి, మండల నాయకులు మామిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలలో సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలి

- తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మహంకాళి దాసు

నవతెలంగాణ-సూర్యాపేట

సామాజిక సేవా కార్యక్రమాలలో సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని, కాంగ్రెస్ విస్తరణకు సేవాదళ్ కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మహంకాళి దాసు అన్నారు. సోమవారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా సేవాదళ్ సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడారు. సేవాదళ్ సంస్థ మహారాష్ట్ర లోని నాగపూర్ లో 1923 వ సంవత్సరంలో స్థాపించబడిందని, జాతిపిత మహాత్మా గాంధీ ప్రబోధించిన అహింస, సత్యాగ్రహం, స్వదేశీ భావజాలంతో సేవాదళ్ పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో సేవాదళ్ కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపిటీసి, జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని కోరారు. నవంబర్ నెల 20 వ తేదిన హైదరాబాదులో జరిగే సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, 37 వ వార్డు కౌన్సిలర్ భైరు శైలేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు శభరినాధ్, జిల్లా మహిళా సేవాధళ్ అధ్యక్షురాలు శకుంతలా రెడ్డి, సేవాదళ్ నియోజకవర్గాల, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్నారై ఏషా, మేధా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఎన్నారై కిడాంబీ మాధవ కృష్ణ, సౌజన్య దంపతుల కుమార్తెలు ఏషా, మేదా పుట్టినరోజు సందర్భంగా 25 కుర్చీలు ఆశ్రమం నిర్వాహకులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ శాఖ వారి వికాస తరంగిణి ఈ టి నెంబర్ 024, కొత్త కళావతి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చిరునక్షత్రం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మానసిక వికలాంగులకు దుప్పట్లు, అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి పాండు,విజయలక్ష్మి, భారతమ్మ, మాధవి, పద్మావతి,స్వామి, ఇందిర, పద్మ శారద, ఉమా, అరుణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

అత్తపై అల్లుడు దాడి

నవతెలంగాణ-నేరేడుచర్ల



కూతురునిచ్చిన అత్త పై అల్లుడు దాడి చేసిన సంఘటన నేరేడుచర్లపట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... పాలకవీడు మండలం చెరువు తండాకు చెందిన బానోతు నీల (42)పై ఆమె అల్లుడు త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన లవూడి నాగేశ్వరరావు సోమవారం ఆమెను మిర్యాలగూడలో చూసి, ఆమెను అనుసరిస్తూ వచ్చాడు. మధ్యాహ్నం సమయంలో పట్టణంలోని జాన్ పహాడ్ రోడ్‌లో రింగ్ పాన (నట్లు బిగించేది) తో బలంగా ఆమె తలపై దాడి చేయగా తీవ్ర గాయాలతో ఆమె అక్కడే పడిపోయింది. స్థానికులు 108 ఫోన్ చేయగా తీవ్ర గాయాలతో ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియాస్పత్రికి తరలించారు. గత సంవత్సరం నరకాలంగా తన భార్యను అత్త తర్వాత కు కాపురానికి పంపడం లేదని, దానికి కారణం తన అత్తనే కారణమని భావించి కక్ష పెంచుకున్న నాగేశ్వరరావు ప్లాన్ ప్రకారం దాడి చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడు చర్ల పట్టణ పరిధిలో 8క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి అందాజ 07-00 గంటల సమయంలో నేరేడుచర్ల పట్టణం రామాపురం రోడ్డు నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా నేరేడుచర్ల, శివాజీనగర్‌కు చెందిన ఇంజమూరి సురేష్ తండ్రి శంభు లింగం తన ఆటోలో ప్రభుత్వం పంపిణీ చేసిన పీడీఎస్ బియ్యాన్ని తన ఇంట్లో గల పిండి మిల్లు ద్వారా నూకలుగా మార్చి వాటిని అనంతారం వద్ద గల కోళ్ల ఫారం వద్ద అమ్మటానికి వెళుతుండగా పట్టుబడి చేసి 16 బస్తాల్లో గల 8 క్వింటాళ్ల నూకలుగా మార్చిన పీడీఎస్ బియ్యం, టీఎస్ 24ఇ 3382 నెంబర్ గల ఆటోను స్వాధీనం చేసుకోనైనది. ఇంజమూరి సురేష్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమలగిరిలో ఎస్సీ హాస్టల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఎస్సీ హాస్టల్ (బాలుర) ఏర్పాటు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పత్తేపురం హరి ప్రసాద్ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ ఏర్పడిన తరువాత 40 ఎండ్లుగా కొనసాగిన ఎస్సీ (బాలుర) హాస్టల్ ఏ కారణం లేకుండా ఎత్తివేయడంతో తిరుమలగిరి మండల పరిధిలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు హాస్టల్ వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల స్పందించి ఎస్సీ హాస్టల్ మంజూరు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

ప్రతి అర్జీని పరిష్కరించాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి
- బీసీ కుల గణన పకడ్బందీగా నిర్వహించాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రజావాణి లో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అర్జీ దారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బీసీ కుల గణన ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని తహసీల్దార్ లకి, ఎంపీడీఓ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. 150 గృహలకు ఒక బృందం సర్వే చేయాలని , ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా వివరాలు సేకరించాలని తెలిపారు. ప్రజావాణి లో భూ సమస్య లపై 32 దరఖాస్తులు,డిడబ్ల్యూఓ 13,డిఆర్‌డిఓ 8, డిపిఓ 4, ఇతర శాఖలకు సంబంధించి 17, మొత్తం 74 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకు పంపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌డిఓ అప్పారావు,డిఏఓ శ్రీధర్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు ,సంక్షేమ అధికారులు శంకర్, లత, బి. సి. వెల్ఫేర్ అధికారి అనసూర్య, డిసిఓ పద్మజ, డిపిఓ నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్స్ పద్మరావు, శ్రీలత వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-కోదాడటౌన్



ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హైస్కూల్‌లో మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజం ప్రశాంతంగా నిద్రిస్తుంటే పోలీసులు తెల్లవార్లు మేల్కొంటారన్నారు. అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం మార్కండేయ, అధ్యక్షులు లాజర్ వివిధ పార్టీల నాయకులు షేక్‌నయీమ్, పంది తిరపయ్య,షరీఫ్, నజీర్,కర్ల సుందర్ బాబు, అలిమ్, రాహుల్,వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దోసపహాడ్, దూపాడు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ నివర్తింప చేయాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ గుంజ వెంకటేశ్వర్లు, భోగరాజు సోమయ్య, మడ్డి అంజిబాబు, రాములు, ఇరుగు రమేష్, కొండేటి కృష్ణయ్య, పాల్గొన్నారు.

కమనీయం రమణీయం శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల పట్టణంలోని విద్యానగర్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణమహోత్సవాన్ని కమనీయంగా, రమణీయంగా అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాస్, పాల్వాయి రమేష్ దంపతులు పీటల మీద కూర్చుని కల్యాణాన్ని జరిపించారు.ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి బృందం నేతృత్వంలో స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించి,వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో కన్నుల పండువగా కల్యాణం జరిపించారు. మహోత్తరమైన కల్యాణాన్ని భక్తులు అధిక సంఖ్యలో వీక్షించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, మహా అన్న ప్రసాద వితరణ స్వీకరించారు.అనంతరం స్వామివారిని రథం పై ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు,భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాల్వాయి రమేశ్ మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



టీడీపీ పట్టణ అధ్యక్షుడు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త పాల్వాయి రమేష్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవం తన చేతుల మీదుగా వైభవపేతంగా జరిపి అనంతరం మహా అన్నదాన ప్రసాదర వితరణ గావించిన అనంతరం కొంత అస్వస్థకు గురికాక చికిత్స నిమిత్తం 108 లో మిర్యాలగూడకు తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఆయన మృతితో నేరేడుచర్ల పట్టణంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. ఆయన మృతి పట్టణంలోని పుర ప్రముఖులు వ్యాపార వర్గాలు, భక్తులు ప్రజలే కాక చిన్నారుల సైతం ఆయన చివరి చూపు కొరకు భారీగా తరలివచ్చారు.

నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాల పంపిణీ చేశారు. రిటైర్డ డైట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి 47వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం నోటు బుక్కులు పెన్నులు, క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ డైమండ్ వారు ,ఉపాధ్యాయులు ,పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- నాలుగు తులాల బంగారం అపహరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన నార్కట్‌పల్లి మండలంమాధవ ఎడవల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. నార్కట్ పల్లి ఎస్సై డి క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. ఆ గ్రామానికి చెందిన కొప్పు జానయ్య అను అతను తన కుటుంబ సభ్యులతో కలిసి తన యొక్క ఇంటికి తాళం వేసి ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు బావి వద్దకు వెళ్లి తిరిగి ఉదయం 11 గంటల 30 నిమిషాలకు వాళ్ళ ఇంటి వద్దకు వచ్చి చూడగా ఇంటి బయట తాళం పగలగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి ఇంట్లోనే వస్తువులు చిందరవందరగా పడవేసి బీరువాలోని నాలుగు తులాల బంగారంను గుర్తు తెలియని దొంగలు దొంగలించకపోయినారని కొప్పు జానయ్య గుర్తించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా నార్కట్ పల్లి సీఐ కె .నాగరాజు, ఎస్ ఐ డి.క్రాంతి కుమార్ తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ బదిలీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ పి బెన్‌షాలోమ్ బదిలీపై నారాయణపేట అదనపు కలెక్టర్‌గా వెళ్లారు. కాగా ఆయన స్థానంలో హైదరాబాదులోని హెచ్‌ఎండీఏలో ఎస్టేట్ ఆఫీసర్‌గా పనిచేసే వీరారెడ్డి డిప్యూటేషన్‌పై యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై రానున్నారు.ఆర్డీఓ బదిలీ భువనగిరి ఆర్డీవో పనిచేసే పి.అమరేందర్ బదిలీపై నల్గొండ డీఆర్‌ఓగా వెళ్లనున్నారు.ఆయన స్థానంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో డీడబ్ల్యూఓగా పనిచేసిన ఎం. కృష్ణారెడ్డి బదిలీపై రానున్నారు.


REVENUE (SERVICES.I) DEPARTMENT
G.O.Rt.No.392, Dated 28.10.2024
ORDER:
The following transfers and postings are hereby notified with immediate effect, on administrative grounds:
NOTIFICATION

Name & Designation Services (2)	Presently working as (3)	Posted as (4)
[illegible]	[illegible]	[illegible]

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా పోతరబోయిన సత్యనారాయణ

నవతెలంగాణ-గుండాల



గుండాల మండల కార్యదర్శిగా పోతరబోయిన సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్ద పడిశాలలో జరిగిన 6వ మండల మహాసభల్లో కార్యదర్శితో పాటు నూతన మండల కమిటీని ఏడుగురు సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కమిటీ సభ్యులుగా యం.డి ఖలీల్, మల్లెబోయిన బాలయ్య,బత్తిని భిక్షం,తూనం సైదులు,మహిళా కోఆప్షన్ సభ్యురాలిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, అనంతుల పెదరామయ్య, మండల కమిటీ సభ్యులు,మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య, పార్టీ సభ్యులు శాఖపురం లింగయ్య,యాకన్న,సుదర్శన్,సోమయ్య పార్టీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పాడి రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నిర్నెముల గ్రామానికి చెందిన సాగర్ల ఐలమ్మ ఇటీవల మృతి చెందడంతో నల్లగొండ - రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం సోమవారం రూ.10 వేల నగదును ఐలమ్మ భర్త మల్లయ్యకు చిట్యాల పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ కర్నాటి చెన్నారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కట్టా రాంరెడ్డి, కాసోజు సైదాచారి, సూరపురెడ్డి, జనార్ధనరెడ్డి, షణ్ముఖచారి, నిర్నేముల పాల సంఘం చైర్మన్ దొంతరబోయిన శివలీల, దాసు,డైరెక్టర్లు సాగర్ల యాదయ్య, సుర్వి అండాలు, సాగర్ల వెంకన్న, సుర్వి సురేష్, సాగర్ల మల్లయ్య, కార్యదర్శి నోముల శంకర్ తదితరులు ఉన్నారు.



కండ్లద్దాలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి సేవలను పలువురు కొనియాడారు. గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,గంధ మల్ల జాన్ పాల్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని ఏపీ గార్డెన్‌లో నిర్వహించిన కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు మోటి రవీందర్ కూతురు నిశ్చితార్థ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, మాజీ ఉప సర్పంచ్ బెల్లి అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీశైలం, నాయకులు కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, జాల అమరేందర్‌రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, బాసాని రాజు, కల్లూరి నరేష్, మోటే నరేష్, బోయపల్లి వెంకన్న వంగాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలుపుదల చేయాలని ప్రజావాజ్యం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట ప్రాంతంలో ఏర్పాటు చేతుల పెట్టిన కాలుష్యకారక అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నిలుపుదల చేయాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర నాయక రాపోలు నరసింహ, సామాజికవేత్త గంజి రమేష్ సోమవారం ప్రజా ప్రయోజన వాజ్యాన్ని(పిల్)ను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రిజిస్టర్ పోస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ప్రాంతం మొత్తం కాలుష్యంతో నిర్వీర్యం అయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రతి పౌరుడు వ్యక్తిగత వాజ్యాన్ని దాఖల్ చేయాలని వారు కోరారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రిజిస్టర్ పోస్టు చేయడం ద్వారా ఫ్యాక్టరీ రద్దవుతుందని తెలిపారు.రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాజపేట కార్తీక్ ఎంపిక

నవతెలంగాణ-రాజపేట



నల్గొండలో సోమవారం జరిగిన 14 ఏండ్లలోపు బాలుర వాలీబాల్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఉమ్మడి నల్గొండ జిల్లా తరపున రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎం.కార్తీక్‌కి రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ అభినందనలు తెలిపారు.వచ్చే వారంలో జరుగు 68వ రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి జిల్లా తరపున కార్తీక్ ప్రాతినిధ్యం చేయనున్నాడు. రాజాపేట మండలం నుండి అండర్ 17లో వాలీబాల్ నందు ఉమ్మడి జిల్లా తరపున బాలురలో ఇప్ప లోకేష్ (బొందుగుల), బాలికలలో రెడ్డబోయిన సాహితీ (పాముకుంట)తో పాటు అండర్ 14 లో ఎంపికైన కార్తీక్ రాష్ట్రస్థాయిలో కూడా ఎంపిక కావాలని ఎంఈఓ చందా రమేష్ కోరుతూ, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభ, శోభారాణి, ఆషాబేగంలకు, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పి.మధులకు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-రాజపేట



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్-టీపీయూఎస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వెంటనే పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లులు విడుదల, బకాయిపడ్డ డీఏలను వెంటనే చెల్లించాలని ఇతర ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జరుపుతున్న దశల వారి ఉద్యమంలో భాగంగా సోమవారం తహసీల్దార్ దామోదర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యల పరిష్కారం కొరకు నవంబర్ 5 న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తపస్ ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్, బాధ్యులు నెమిల భరత్ కుమార్, మాలోత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొయ్యలగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సర్వే నిర్వహి ంచారు.



ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను కలిసి వాళ్ల సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచి ప్రోటీన్స్ ఉన్న భోజనం అందించాలని, మెనూ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్స్‌ను రిలీజ్ చేసి మధ్యాహ్న భోజనం విషయంలో న్యాయం చేయాలన్నారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ళ శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు దోనూరి శ్రావణ్‌రెడ్డి, అజయ్, నందు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఆరునెలల పెండింగ్ వేతనాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రభుత్వ తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలలో 40 ఏండ్లకుపైగా వారసత్వంగా పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి ఇస్తున్న వెయ్యి రూపాయల బదులుగా కనీస వేతనం రూ.18,000 ఇవ్వాలని,ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వెయ్యి రూపాయల వేతనం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో కలిసి నిరసన తెలియజేశారు.అనంతరం కలెక్టర్ హనుమంతుకె.జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసిన పనిని వారసత్వంగా వారూ వారి పిల్లలు 40 ఏండ్లుగా పనిచేస్తూనే ఉన్న వారికి కనీస వేతనం లేదన్నారు.కేవలం రూ.1000 నుండి 1500 రూపాయలు మాత్రమే ఇస్తూ అదికూడా ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు వారి సర్వీస్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కనీసవేతనం కనీసం రూ.18వేలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ, జిల్లా కోశాధికారి తేజ, నాయకులు లక్ష్మి చంద్రకళ, వసంత,మల్లేశ్,బాలమణి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలునువేగవంతం చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ధాన్యం కొనుగోలునువేగవంతం చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు డిమాండ్ చేశారు. సోమవారం యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రాముకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోల కేంద్రాలను ప్రారంభించారు తప్ప కొనుగోలు చేయడం లేదన్నారు.వెంటనే కొనుగోలును వేగవంతం చేయాలన్నారు..40 కిలోల బస్తాకు 41 నుండి 42 కిలోల వరకు తూకం వేస్తూ రైతులను మోసం చేస్తున్నారని,బస్తాకు బస్తా లేదా 750 గ్రాములు అదనంగా తూకం వేయాలని కోరారు.సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వెంటనే పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి,ఎస్‌కె.లతీఫ్, ఈశ్వర్‌రెడ్డి, నల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మధుసూదన్ అన్నారు.ఆలేరు పట్టణంలోని శ్రీరామకృష్ణవిద్యాలయం ఉపాధ్యాయులు జూకంటిసిద్ధులు, కడారి పరమేశ్వరిలకు ఉపాధ్యాయులుగా చేస్తున్న సేవలకుగాను యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మధుసూదన్ హాజరై మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను, ఉజ్వలమైన స్థితికి తీసుకెళ్ళేది ఉపాధ్యాయులేనని తెలిపారు. అంకిత భావంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉత్తమ ఉపాధ్యయులందరిని అభినందించి అవార్డులు అందజేశారు. జిల్లా అధ్యక్షులు అచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.రమేశ్‌రావు, రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ పల్లె వినయ్‌కుమార్, గొట్టిపర్తిభాస్కర్, స్టేట్ అడ్వయిజర్స్ కోమటిరెడ్డిగోపాల్‌రెడ్డి, బండిరాజుల శంకర్, చిర్రఉపేందర్‌రెడ్డి, ఈ.శ్రీనివాస్‌రెడ్డి, ఐ.రాంరెడ్డి, కృష్ణంరాజు, జయలక్ష్మి ధనాప్‌రెడ్డి, మరియన్న, మహేందర్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడం గ్రామంలో ఈరసరపు కిష్టయ్య భార్య మల్లమ్మ మరణించగా, వారి కుటుంబాన్ని సోమవారం మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్,పాలసంఘం చైర్మెన్ మైదం రంగయ్య, జి.శ్రీనివాస్‌రెడ్డి,బి.భాస్కర్, జె.రవికుమార్,ఏ నాగార్జున, ఎం. భాను తదితరులు పాల్గొన్నారు.



ఎంఎస్ఎం ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పద్మశాలి యువజన సంఘం ఎంఎస్ఎం డెవలప్‌మెంట్ కార్యాలయం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సోమవారం. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు.చేనేత ఎగుమతుల ఎం.యస్.ఎం. సబ్సిడీ స్కీమ్, హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ స్కీమ్‌లపై చేనేత కార్మికులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథి ఎస్‌టీ డైరెక్టర్ సుమతి,ఎంఎస్ఎం హైదరాబాద్, కె.రఘునాథ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కత్ చేనేత మాస్టర్ వివర్స్. చేనేత కార్మికులకు అవగాహన కల్పించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన డిజైన్లను మార్కెట్లోకి తీసుకురావాలని సూచించారు.పోస్టాఫీసు సూపరింటెండెంట్ నల్గొండ డివిజన్, ఇండియా పోస్ట్, కులకర్ణి హెడ్ తెలంగాణ చాప్టర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, టి.సుధీన్ పాల్,డిప్యూటీ డైరెక్టర్,కామర్స్ ఎక్స్‌పోర్ట్ తెలంగాణ ప్రభుత్వం, పి.రవీందర్ జనరల్ మేనేజర్ జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ యాదాద్రి, శ్రీనివాస్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ ఈ కార్యక్రమంలో పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మెన్ తడక రమేష్, టై డై అసోసియేషన్ అధ్యక్షులు భారతలవ కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, మెరుగు శశికళ మాజీ చేనేత కార్మిక సంఘం పద్మశాలి యువజన సంఘం గౌరవ సలహాదారులు సూరపల్లి రమేష్, సూరపల్లి రాము పాల్గొన్నారు.

నవంబర్ 4న చౌటుప్పల్ మున్సిపల్ సీపీఐ(ఎం) రెండో మహాసభ



నవతెలంగాణ-చౌటుప్పల్

నవంబర్ 4న చౌటుప్పల్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) రెండో మహాసభ నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ తెలిపారు.సోమవారం మున్సిపల్‌కేంద్రంలో ఆ పార్టీ రెండో మహాసభ కరపత్రాలను పార్టీ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహమాట్లాడారు.చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని పాలడుగు భిక్షపతి(పీబీ) గార్డెన్స్ లో మహాసభ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. మహాసభకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.మూడేండ్ల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలను చర్చించి, భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించుకోనున్నట్టు తెలిపారు.మహాసభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, కమిటీ సభ్యులు బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఉష్కాగుల శ్రీనివాస్, నెల్లికంటి నర్సింహా, కందగట్ల ఆనంద్, ఎస్ఎఫ్ఐ నాయకులు బండారు విక్రమ్ పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించుకుందాం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, రవికుమార్

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వవిద్యారంగాన్ని సంస్కరించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న, ప్రశ్నించే గొంతుక అయిన అలుగుబెల్లి నర్సిరెడ్డి ని ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించుకుందామని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్ కోరారు. సోమవారం రామన్నపేట మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, జనంపల్లి రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా చక్కటి స్పందన లభించిందన్నారు. ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ దరఖాస్తు ఫారాలు అందజేయడంతో పాటు ఆన్లైన్ దరఖాస్తులు పూర్తి చేస్తున్నామన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండగా, ప్రస్తుతం ఒక్క డీఏను మంజూరు చేయడం సరికాదన్నారు.కొత్త పీఆర్సీ ప్రకటించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, సీనియర్ నాయకులు మట్టారెడ్డి, త్రివేణి ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రజాసమస్యలపై పోరాడేది ఎర్రజెండా మాత్రమే



నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని, అందుకు పార్టీ కార్యకర్తలు తమ చివరిశ్వాస వరకు దోపిడీ పీడిన నుంచి పీడిత ప్రజలను విముక్తి చేసేంత వరకు పోరాడుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజా సమస్యల పరిష్కరించకుండా ప్రజల మత విద్వేషాలు సృష్టిస్తున్నారని విమర్శించారు.కుల మత ప్రాంతాలతో సంబంధం లేకుండా అణగారిన వర్గాలను దోపిడీ పీడిన నుంచి విముక్తి చేయడానికి ప్రతి కార్యకర్తా తన చివరిశ్వాసవరకు పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ముద్ద మధుసూదన్‌రెడ్డి,ప్యారారం వెంకటేష్, నల్లగొండ వెంకటేష్, దేవేందర్‌రెడ్డి,ప్యారారం నర్సింహ, దేశెట్టి సత్యనారాయణ, లక్ష్మీ, లలిత పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ,పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద కొనుగోలు వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే రైతులు 70శాతానికి పైగా వరి కోతలు కోసి ధాన్యాన్ని మార్కెట్‌లోకి తీసుకొచ్చారన్నారు.మార్కెట్లలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేక రైతు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.గత పంట సందర్భంలో ధాన్యం కొనుగోలు వెంటనే చేయకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు అమ్ముకున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి అన్ని సెంటర్ల వద్ద కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల వాగ్దానాల్లో వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్నరకం ధాన్యానికే అని చెప్పడంసరికాదన్నారు.సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 3 మండలకేంద్రంలో నిర్వహిస్తున్న పార్టీ ఎనిమిదవ మండల మహాసభలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్‌రెడ్డి, చింతల సుబ్బారెడ్డి, బాలబోయిన జంగయ్య, పొట్ట యాదమ్మ,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ పదవీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం భువనగిరి సురేంద్రపురి వాసవి సత్రంలో సోమవారం నిర్వహి ంచారు. అధ్యక్షులుగా మల్లగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బెజగం సంతోష్‌కుమార్, కోశాధికారిగా నోముల నవీన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గౌరిశెట్టి అశోక్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, అమరవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల శారద, కాచంసుష్మ, ఆగిరి వెంకటేష్, మార్త వెంకటేశం, ఐతరాములు, అతిథులుగా పాల్గొన్నారు.యాదాద్రి జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఆర్య వైశ్యులు మహిళలు పాల్గొన్నారు.యువజన సంఘం అధ్యక్షులుగా పోకల రాము, మహిళా విభాగం అధ్యక్షురాలుగా చీకటిమల్ల వీణ , సేవాదళ్ అధ్యక్షులుగా పాలకుర్తి వేణుమాధవ్, జిల్లా రాజకీయ కమిటీ అధ్యక్షులుగా తడక వెంకటేష్ ఆధ్యాత్మిక కమిటీ అధ్యక్షులుగా బిజ్జాలఈశ్వర్ ప్రమా స్వీకారం చేశారు.

విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తంగడపల్లిరోడ్డులోని కింగ్స్ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం చౌటుప్పల్ మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ సమస్యలు తలెత్త కుండా ఉండేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి 24 గంటలు కాలనీ ప్రజలకు విద్యుత్ అందించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సతీశ్, డాక్టర్ చింతకింది కాటంరాజు, నాయకులు కానుగులవెంకటయ్య, ఎమ్‌డి.ఖలీల్, ఆవులయేసు, చిలివేరు శ్రీశైలం, రమల్లయాదయ్య, చెవగోనివెంకటేశ్‌గౌడ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.





ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్ మార్కెట్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభి ంచిన అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లను రాజాపేట కేంద్రానికి తొలిసారిగా వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు రైతులు ఘన స్వాగతం పలికారు. అతిథి గృహంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్,యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్, రేగు సిద్దులు, నీరటి బాల నరసయ్య, జెల్ల భిక్షపతిగౌడ్, కాంగ్రెస్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్యగౌడ్, సత్యనారాయణ, బింగిరమేష్ ,భైర పండు, గౌర బక్కయ్య, బుడిగ పెంటయ్య, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, నమిల కేదారి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | అక్టోబర్ 29 , 2024 | www.navatelangana.com

బాణసంచా దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా జనవాసాలలో, రోడ్ల వెంట అక్రమంగా నిర్వహిస్తున్న బాణసంచా దుకాణాలపై పోలీస్ అధికారులు, అగ్నిమాపక నిరోధక (ఫైర్ సేఫ్టీ) అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. బాణసంచా దుకాణాలను జనవాసాలకు దూరంగా నిర్వహించాలని ఉన్నప్పటికీ పట్టణ కేంద్రంలో అనుమతులు ఒక దగ్గర తీసుకొని దుకాణాలను జనవాసాల మధ్య, వ్యాపార సముదాల మధ్య, రోడ్ల వెంట నిర్వహిస్తున్నారని అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే.. ఆస్తి ప్రాణ నష్టాలు జరిగే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి శివారు ప్రాంతాల్లో నిర్వహించేలా చూడాలని కోరారు.

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ కమిటీలు ఎన్నుకోవాలి

నవతెలంగాణ-రాజపేట

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేశ్ అన్నారు.సోమవారం రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు నిజమైన నిరుపేదలకు దక్కాలంటే గ్రామసభల ద్వారానే కమిటీల ఎన్నిక ఉండాలని డిమాండ్ చేశారు. పేరుకు మాత్రం ఇందిరమ్మ కమిటీలు వాటిలో కాంగ్రెస్ వాళ్లనే ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, వీరేశం, జస్వంత్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి దారి ఇజం పతనం కాయం

- భవిష్యత్ కమ్యూనిస్టులదే
- శ్రీలంక స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాక సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పెట్టుబడిదారీ ఇజం పతనం ఖాయమని, రానున్న కాలం కమ్యూనిస్టుల దేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ఎస్ గార్డెన్ లో జరిగిన ఆ పార్టీ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాల న్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యావసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి లకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ,జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం నేరేడుచర్ల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో సమావేశమై నవంబర్ 6 వరకు ఓటు నమోదు చేసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.స్థానికత ఆధారంగా ఉపాధ్యాయులను పాత జిల్లాలకు పంపాలని, పెండింగ్ డీఏలలో ఒకదానిని మాత్రమే మంజూరు చేశారని తెలిపారు.మిగతా నాలుగు డీఏలను మంజూరు చేయాలన్నారు.మన ఊరు-మనబడి పథకంలో ఎంపికైన పాఠశాలలో అభివృద్ధి పనులు కొంతమేరకే జరిగాయని, అసంపూర్ణంగా ఉన్న పాఠశాల అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్, యూటీఎఫ్ నాయకులు నెమాది వెంకటేశ్వర్లు, నాగండ్ల నర్సింహారావు, వెంకటేశ్వరరావు, ఎండి రషీద్‌ఖాన్, సీహెచ్ వెంకటేశ్వర్లు, జానయ్య, బీకోజీ, రామ్మూర్తి, శౌరి, యాదగిరి, మాధవి, అన్నపూర్ణ, శ్రీనయ్య అక్కయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిప్పర్తి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల నుండి 8 నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, వారి కుటుంబం గడిచే పరిస్థితిలో లేదని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు కంచర్ల జానయ్య, పత్తిపురం సైదులు, కె. యాదయ్య, పాలడుగు చంద్రయ్య, రాములు, శివ, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఉపాధ్యాయులకు స్థానం లేదా'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని ఉపాధ్యాయ సంఘాల అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడాన్ని ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరమన్నారు. 80శాతం బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఉండగా ఎవరికి టికెట్‌కేటాయించకుండా తమ వారినే ప్రకటించుకోవడం సంఘాల నియంతృత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికే పీఆర్‌టీయూ అభ్యర్థిగా పింగలి శ్రీపాల్‌రెడ్డి, యూటీఎఫ్ నుంచి నర్సిరెడ్డి, టీపీఆర్‌టీయూ నుంచి హర్షవర్ధన్‌రెడ్డిని ప్రకటించారన్నారు. బడుగు బలహీనవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు బయటకు వచ్చి బీసీ అభ్యర్థిని పోటీలో నిలిపి ప్రధాన ఉపాధ్యాయ సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ పై ఆరోపణలు తగవు

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని కురుమేడి గేటు మీద ఉన్నటువంటి భాగ్యమ్మ ఫంక్షన్ హాల్‌పై ఆరోపణలు తగవనిమండలంలోని గొల్లపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కొనేండ్ల కింద నిర్మితమైన భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ అన్ని అనుమతులు ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ వర్గాలమని, తమ భూమి ఎక్కడ పోయిందని, నిరాదీత ఆరోపణలు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ నాయక్ ఆరోపణలు ఏ మాత్రం సరికావని పేర్కొన్నారు. గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 173 సర్వే నెంబర్ లో హైదరాబాద్ నాగార్జునసాగర్ హైవే లో ఉన్నటువంటి భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ దగ్గరుండి పర్మిషన్ చేయించామని పేర్కొన్నారు. 173 సర్వే నెంబర్ లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టలేదని అనంతుల మల్లేశ్‌గౌడ్ పేర్కొన్నారు. అక్రమ నిర్మాణం చేపడితే, అనుమతులు ఎలా లభిస్తాయని పేర్కొన్నారు. కళ్యాణ్ నాయక్ చేసే ఆరోపణలు సరికావని పేర్కొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి సాగర్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.వీరశేఖర్ ని కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువాకప్పి, మిఠాయిలు పంచి ,స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు జటావత్ లాలునాయక్ ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మాజీ ఎంపీటీసీలు హచ్చు నాయక్ ,శౌరి నాయక్,బిక్కు నాయక్, యువజన మండల అధ్యక్షులు అనుముల అంజి, హరినాయక్, కుర్ర శంకర్ నాయక్, సర్దార్, అనుముల సాలయ్య,కస్నా, శ్రీను, సైదులు,రత్య, లింగాల సైదులు, నరేష్ నాయక్, బాలు నాయక్ ,నాగేందర్ నాయక్, వెంకన్న ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువకునిపై కత్తులతో దాడి

- పరిస్థితి విషమం

నవతెలంగాణ-పాలకీడు



ఇంట్లో ఉన్న ఓ యువకుడిపై ఆదివారం రాత్రి ముగ్గురు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు.ఈ ఘటన సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జానపాడు దర్గా సమీపంలో చోటుచేసుకుంది.పాలకవీడు మండల కేంద్రానికి చెందిన వెచ్చ సందీప్ కొన్నేండ్లుగా జాన్‌పహాడ్ దర్గా సమీపంలో ఉంటూ కిరాణా షాపు నడుపుతున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో ఉన్న సందీప్‌పై జానపాడు గ్రామానికి చెందిన, జహంగీర్ మరో ఇద్దరు కత్తులతో దాడి చేశారు. సందీప్ గట్టిగా అరవడంతో అక్కడి నుండి పారిపోయారు.కత్తిపోట్లకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న సందీప్, తనపై దాడి చేసిన వారి వివరాలతో వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.ఆ రాత్రి అతన్ని మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు. కత్తిపోట్లకు గురైన వ్యక్తి 6టీవీ రిపోర్టర్‌గా స్థానికంగా పనిచేస్తున్నట్లు తెలిసింది.అంతేకాకుండా పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాలకు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఆ పార్టీలో కొనసాగుతున్నాడు.పాత కక్షల నేపథ్యంలో దాడి జరిగినట్టు స్థానికులు చెబుతున్నా, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం ఉదయం హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు స్థానిక పోలీసులతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.వెచ్చ సందీప్ పై జరిగిన దాడిని మండల ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆ సంఘం సభ్యులు గుండా భిక్షపతి పోలీసులను కోరారు.

పట్టాలున్న లబ్దిదారులందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి



నవతెలంగాణ - నిడమనూరు

మండలంలోని సూరేపల్లి గ్రామంలో 200 సర్వే నెంబర్ లో ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో 1999లో భూమి కొనుగోలు చేసి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కొరకు పట్టాలు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ క్రిష్ణయ్య కు భూమి హద్దులు ఏర్పాటు చేసిపట్టాలు అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హద్దులు చూపించకుండా నాడు ప్రజలు అప్పులు తెచ్చి డబ్బులు కట్టి ప్లాట్లు పొందారని నేటికీ పంపిణీ చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డబ్బులు పెట్టి ప్లాట్లు పొందిన లబ్దిదారులు 25 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జానపాటి మల్లయ్య, కొండేటి సైదయ్య ,కొండేటి చిన్నకోటయ్య, మెండే వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన లింగయ్య, అయ్యప్ప ,కొండేటి సామంతు, మనేపల్లి లింగయ్య, పాపమ్మ ,రాయనబోయిన వెంకటమ్మ, కోరేపాక మంగమ్మ ,కళ్లెం శ్రీను ,యాదగిరి ,కొండేటి నీలయ్య, కొండల్ మన్నేపల్లి ,సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

తాటి, ఈత చెట్లు నరికిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి

- కొండ వెంకన్న

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గీతకార్మికులకు జీవనాధారమైన తాటి, ఈత చెట్లు నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి పానగల్లు సొసైటీ కల్లుగీత కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్లు కాటమయ్య గుడి సర్వేనెంబర్ 1117 11 2018 1119 సర్వేనెంబర్ లో గల సుమారు 120 తాటి చెట్లను 60ఈత చెట్లను అక్టోబర్ 25వ తేదీన కొండ లక్ష్మయ్య అనే భూ యజమాని ఎలాంటి సమాచారం లేకుండా నరికి వేశారన్నారు. దీంతో తాటి చెట్లు, ఈత చెట్లు గీసుకొని వాటిపైనే ఆధారపడి బతుకుతున్న సుమారు60 కల్లుగీత కార్మిక కుటుంబాలు జీవనోపాధిని కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా చెట్లు నరికిన సదరు వ్యక్తి పైన క్రిమినల్ చర్యలు తీసుకోని ప్రతి కుటుంబానికీ రూ. లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పానగల్ గీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు జెర్రిపోతుల యాదయ్య, ప్రధాన కార్యదర్శి గుండగోని జానయ్య, ఉపాధ్యక్షులు గుండెగోని సత్తయ్య, చెనగోని యాదగిరిగౌడ్, గీత కార్మికులు కొప్పుల సత్తయ్య, ఉయ్యాల జానయ్య, కసగుని వీరయ్య, ఉయ్యాల సైదులు,రావులనాగయ్య,కొప్పు ప్రవీణ్, కసాగుని శ్రావణ్, కొండ వంశీ, కొండ యశ్వంత్. జానకి రాములు, ఉయ్యాల సైదులు, రావుల నాగయ్య, మీనయ్య, గుండ గొని వెంకన్న, గుండెగోని రాజు, కసగోని సైదులు, గుండెగోని శ్రీను, పోగుల బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన సరుకును తెచ్చి మద్దతు ధరను పొందండి



నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని పీఏసీఎస్ రేణిగుంట ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలుకేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి సోమవారం రేణిగుంటలో పరిధిలోని పారుపల్లి, కురారం, పాము కుంట, బొందుగుల, జాల, సింగారం, నమిల, బేగంపేట తదితర గ్రామాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నాణ్యమైన సరుకులు తెచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు.ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ కాకల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విట్టల్‌నాయక్, సిలువేరు బాలరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, దాచేపల్లి శ్రీను,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, బుడిగె పెంటయ్య గౌడ్, జిల్ల భిక్షపతి,రాంజీనాయక్, ఇంజ నరేష్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ రాపోలు లక్ష్మారెడ్డి, నర్సిరెడ్డి, కేదార్ గౌడ్, రేగి సిద్ధులు, బొద్దుల నగేష్, కోరే వీరయ్య, దాచేపల్లి రాజు, ఆడెపుశ్రీశైలం, బైర పాండు, రమేష్ ,నవీన్ కుమార్, కరాటే బాలు, బసవయ్య,అగ్రికల్చర్ అధికారులు పీఏసీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి : ఎస్పీ



నవతెలంగాణ-సూర్యాపేట

పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం స్థానిక ఎన్టీఆర్ పార్క్ నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన స్మారక 2కె రన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా 2 కిలోమీటర్ల పరుగు నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పరుగులో పాల్గొన్న మెడికల్ కళాశాల విద్యార్థులను, యువతను, పౌరులను ఉద్దేశించి డ్రగ్స్, గంజాయి సమాజంలో చాలా ప్రమాదకరమైనవని వీటికి దూరంగా ఉండాలని కోరారు.వీటిని నిరోధించడంలో అందరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. చదువుల విషయంలో వత్తిడికి గురైనవారు డ్రగ్స్ తీసుకుంటే ఉత్సాహం వస్తుందనేది అపోహ అని దీనికి అలవాటు పడితే క్రమేణా యువత ఆరోగ్యం, భవిష్యత్తు అంధకారం అవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,ఏ.ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ రవి, ఏ.ఆర్ డీఎస్పీ నరసింహ చారి,సిఐ లు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, ఆర్ఐ నారాయణ రాజు,యస్సై లు, యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని ధర్నా

- రూ.100 కోట్లకు ప్రజల ప్రాణాలను సిమెంట్ ఫ్యాక్టరీకి తాకట్టు పెడతారా...!

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేటలో అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సుభాష్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, మాదం లింగస్వామి, డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్, నకిరేకంటి నరేందర్, బర్ల దిలీప్, మేడి మల్లేష్ మాట్లాడారు.రామన్నపేటలో సిమెంట్‌కు సంబంధించిన ఎలాంటి ముడిసరుకు దొరకదని, అయినా ఇక్కడ పరిశ్రమ నిర్మించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రామన్నపేట ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దన్నారు.ఈ ప్రభుత్వానికి అదాని రూ.100 కోట్లు స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఇవ్వగానే సిమెంట్ ఫ్యాక్టరీకి సానుకూలంగా మారిందన్నారు. ఈ ప్రభుత్వం, మూడు పంటలు పండే ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ఒక కుట్రలో భాగమే ఈ సిమెంట్ ఫ్యాక్టరీ అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, మాదం లింగస్వామి, మహేష్, మంజుల, రమాదేవి, ఉదయ్ శ్రీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నాగయ్య కుటుంబానికి బాసటగా జర్నలిస్టులు, సామాజిక వేత్తలు




నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల ప్రెస్ ఫొటోగ్రాఫర్ నాగయ్య కుటుంబానికి జర్నలిస్టులు, సామాజికవేత్తలు బాసటగా నిలిచారు. జర్నలిస్టులు తమవంతు ఆర్థిక సహాయం అందజేశారు. సేకరించిన లక్షా 24,300 సోమవారం నాగయ్య కుటుంబానికి అందజేశారు. దీనితోపాటు రెండు క్వింటాల బియ్యాన్ని అందజేశారు. ఆపదలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదోద్దీన్ మహ్మద్ అస్లాం, ,అయబ్, నాజీముద్దీన్, అశోక్, ప్రభ వెంకన్న, మంద సైదులు నరేందర్ రెడ్డి, యాదగిరి, మట్టయ్య రమేష్, బాలాజీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి గుర్తింపు తీసుకురావాలి :ఎంఈఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



క్రీడల్లో రాణించి విద్యార్థులు గుర్తింపు తీసుకురావాలని ఎంఈఓ బాలు నాయక్ కోరారు. సోమవారం స్థానికంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్ 14,,17 బాల బాలికల బ్యాడ్మింటన్ సెలక్షన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ దగ్గుపాటి విమల, పీఈటీలు పీడీలు కన్నబోయిన వెంకటేశ్వర్లు యాదవ్. వెంకటరత్నం నారాయణ కవిత, ఇందిరా, సావిత్రి, క్లియో కోచ్ రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలి

చివ్వెంల:ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిలక రమేష్ కోరారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కుడకుడ, దురాజ్ పల్లి, తిమ్మాపురం, చందుపట్ల, వట్టి ఖమ్మం పహాడ్, చివ్వెంల, గురుకుల పాఠశాలల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఫారం 19 ఆన్లైన్ లో నింపి కనీసం 3 సంవత్సరాల సర్వీస్ తగ్గకుండా ఉన్న ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో దయాకర్, సీనియర్ నాయకులు బండి పాపిరెడ్డి, యాదయ్య, సైదా, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్ తెగిపడడంతో 21 మేకలు మృత్యువాత



నవతెలంగాణ-పెద్దవూర

విద్యుత్ వైర్ తెగిమేకలపై పడడంతో 21మేకలు మృత్యువాత పడిన ఘటన నల్గొండ జిల్లా పెద్దవూర మండల పరిధిలోని పొల్తీ తాండాలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. పొల్తీతండాలోని పొల్తీ శ్రీనుకు చెందిన మేకలను మేపటానికి వెళ్తుండగా అదే సమయంలో విద్యుత్ వైరు తెగి మేకలు మీద పడడంతో 21మేకలు మృతిచెందాయి. మేకల విలువ సుమారు రూ. 2,30,000 లకు పైగా ఉంటుంది. అధికారులు స్పందించి తమకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు పొల్తీ శ్రీను సంబంధిత అధికారులను వేడుకున్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాడే వారికి అవకాశం ఇవ్వండి



- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

విద్యారంగ సమస్యలపై అవగాహన ఉండి, నీతి, నిజాయితీ, నిబద్ధతతో ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాడే తనకు మరోకసారి అవకాశం కల్పించి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ప్రభుత్వ ఐదు డీఏలు ఇస్తామని చెప్పి ఒక డీఏ ఇవ్వడంపై ఎమ్మెల్సీ అసంతృప్తి వ్యక్తం చేశారు.మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్యాంపు ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకొని తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి దామోదర్, మండల బాధ్యులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీకాంత్, ప్రభాకర్‌రెడ్డి, చిక్కుళ్ళ గోవిందు, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ హనుమంత్ కే జండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 35 అర్జీలను స్వీకరించారు. యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన నమిలే గణేష్ ఇతనికి ఎనిమిది సంవత్సరాల వయస్సు ఉందని, 2020 సంవత్సరంలో సదను సర్టిఫికెట్‌కు అప్లై చేసిన అధికారులు ఆతనికి పెన్షన్ మంజూరు చేయలేదు. అతను వీల్ చైర్ పైనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడన్నారు. అతని పరిస్థితిని చూసి అధికారులు అందరూ చెల్లించిపోయారు. వెంటనే అతనికి పెన్షన్ మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మెడికల్ ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజీ యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామం రెవెన్యూ సర్వే నెంబర్ 64 లో ప్రభుత్వ భూమి ఉందని , గత ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.183 కోట్లతో మంజూరు చేయడం జరిగిందన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, మంత్రితో మాట్లాడి వచ్చే విద్యా సంవత్సరంలో క్లాసులు జరిగేలా చూడాలని కోరారు. కర్రే చంద్రశేఖర్, వద్దు మల్లేష్, గోపి విజయ్‌లు ఉన్నారు. షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య, సహాయ కార్యదర్శి దయాకర్‌రెడ్డి, యాదగిరి యాదవరెడ్డి, యాదిరెడ్డిలు ఉన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో ఎస్టిమేషన్ లేకుండా వర్క్ చేయమంటే చేశానని, ఇంకా వర్క్ ఉందని చెప్పి వికలాంగులైన నన్ను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.మోటకొండూరు మండలకేంద్రంలోని సికిందర్‌నగర్‌లో సర్వే నెంబర్ 533 బి మీలో నాలుగెకరాల భూమి అక్రమ పట్టా ఫౌతిని రద్దు చేయాలని కోరుతూ సర్వేనెంబర్ 522 , 533 గ్రామకంఠం భూమికి సరిహద్దులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో అర్లప్ప, గ్రామస్తులు అన్నారు. అందులో రెవెన్యూ శాఖ 26, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, జిల్లా సంక్షేమ శాఖ 3, విద్య శాఖ , జిల్లా పంచాయతీ, వైద్యశాఖకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఆలేరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల నుండి అదనపు ఫీజులు వసూలు చేస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువు కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ కళాశాల నడుపుతున్న పరిస్థితులలో అదనపు ఫీజుల పేరుతో ప్రయివేట్ కళాశాల స్థాయిలో విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు ఒకవైపు మూడేండ్ల నుంచి స్కాలర్‌షిప్‌లు రాక ప్రైవేటు విద్యాసంస్థలు చదువలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు డబ్బులు వసూలు చేయడం ఏందని ప్రశ్నించామన్నారు. విద్యార్థుల వద్ద అదనపు ఫీజులు వసూలు చేస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వసూలు చేసిన డబ్బులను చెల్లించని పక్షంలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ విప్లవ్, భువనగిరి గణేష్, మధ్యబోయిన సుందర్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ ప్రహరీ నిర్మించాలి



నవతెలంగాణ-మోటకొండూర్

డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులతో పలు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు మాట్లాడారు.మండల కేంద్రంలో రెండు సంవత్సరాల క్రితం 40 కుటుంబాలకు గాను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని సుమారు 200 మంది నివసిస్తున్నారని వారి సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డాంబర్ రోడ్డు నుండి బీటీ రోడ్డు ఏర్పాటు చేసి కాలనీ ప్రజల ఇబ్బందులను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు కాలనీవాసులు అవసరాల రీత్యా జిల్లా కేంద్రానికి వివిధ గ్రామాలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో చీకటి పడటంతో కాలనీవాసులకు మహిళలకు, కాలేజీ విద్యార్థులకు కరెంటు స్తంభాలు లైట్లు లేకపోవడంతో రోడ్డు వెంట పోవడానికి ఇబ్బందికరంగా ఉందన్నారు విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి అక్కడ ఉన్న సమస్య గుర్తించి క్లియర్ చేయగలరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఫ్రీ కరెంటు 40 కుటుంబాలు గాను 10 కుటుంబాలకు మాఫీ అవుతుందని మిగతా 30 కుటుంబాలకు ఫ్రీ కరెంటు మాఫీ అవుతలేదని తక్షణమే ప్రభుత్వ అధికారులు దీనిపై స్పందించి విచారణ చేయగలరని సూచించారు.రోడ్డు దగ్గర డబుల్ బెడ్ రూమ్ రిక్వెస్ట్ ప్రయాణికుల బస్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మికి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొల్లూరి నాగరాజు, దూడల శ్రీనివాస్, దుంప సుదర్శన్, ఎం సంతోష్ కుమార్, లావణ్య, హోలీ వెంకటేష్, బాల నర్సమ్మ, సంధ్య లక్ష్మి, అనిత, పారిజాత, అంజమ్మ, సంతోష, నరసమ్మ రాములు, చంద్రమ్మ, అలివేలు, స్వామి, సంతోష్, జయంతి, అలివేలు, అనిత, చంద్రకళ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ పాడు క్రీడా మైదానం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు గ్రామస్తుల ఫిర్యాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని బొర్రాయపాలెం రెవెన్యూ పరిధిలోని అల్వాల్ పాడు గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 271లో క్రీడా మైదానం నిర్మాణం చేసిన స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు .చెవుల రామయ్య గుడిపాటి వల్లయ్య, చిన్న మట్టయ్య,రావుల కోటయ్య, చంద్రయ్య..పెద్ద వెంకన్న, రమావత్ సైదా,బొలిగుర్ల సైదులు, ఇస్లావత్ హాథీరాం,.రావుల సైదమ్మ, తదితరులు సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పాటిల్‌కు ఫిర్యాదు చేశారు. క్రీడా మైదానం సమీప రైతు గుడిపాటి శ్రీను సతీమణి గుడిపాటి నారాయణమ్మ పేరు మీద ఉన్న ఎకరం 1-10 గుంటల భూమి పాస్ పుస్తకం ఉండగా అధికారుల సహాయంతో ఎకరం 1-30 గుంటలుగా ఫోర్జరీ చేయడంతో పాటు అదనంగా 15 గుంటల భూమిని పాస్ పుస్తకంలో నమోదు చేయించుకోవడం జరిగిందని, క్రీడా మైదానం దున్ని పొలం దున్నేందుకు ప్రయత్నం చేయగా అడ్డుకున్నామన్నారు. అడ్డుకున్నందుకు గాను గ్రామ సర్పంచ్ మీద గుడిపాటి నారాయణమ్మ తమపై కేసు పెట్టిందని తెలిపారు. ఈ సమస్యను త్రిపురారం మండల తహసీల్దార్ కు వినవించగా సర్వేయర్ ఆర్ఐ లను అల్వాల్ పాడు గ్రామానికి పంపించారని వారిని గుడిపాటి నారాయణమ్మ అడ్డుకున్నారని తెలిపారు. విచారణ జరిపి క్రీడా మైదానం ఆక్రమణ దారుల నుంచి కాపాడి, న్యాయం చేయాలని కోరారు.

భారీగా బదిలీలు

- కలెక్టర్, అదనపు కలెక్టర్, స్పెషల్ కలెక్టర్, డీఆర్ఓ, ఆర్డీఓలు బదిలీ
- బాధ్యతలు తీసుకున్న నూతన కలెక్టర్ ఐలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రంగంలో భారీ మార్పు చేసింది. జిల్లాలో ప్రధాన విభాగాలైన అధికారులను మూకుమ్మడిగా బదిలీలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీల్లో నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ప్రస్తుతం రాష్ట్ర టూరిజం డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఐలా త్రిపాటిని నల్లగొండ కలెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. కాగా నల్లగొండ జిల్లా కలెక్టర్ గా గత జూన్ 16న నారాయణరెడ్డి కలెక్టర్ బాధ్యతలు తీసుకున్నారు. సుమారు 4 నెలలపాటు విధులు నిర్వర్తించారు. తన పాలనలో ప్రత్యేకమైన మార్పును చూపించారు. నూతనంగా కలెక్టర్‌గా నియమితులైన కలెక్టర్ త్రిపాటిని సోమవారం కలెక్టర్ నారాయణ రెడ్డి నుండి బాధ్యతలను స్వీకరించారు. అదేవిధంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పూర్ణచంద్ర గత మార్చి 16వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. అతన్ని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ట్రిబునల్ సభ్యునిగా నియమించారు. కాగా అతని స్థానంలో ఎవరిని ప్రభుత్వం నియమించలేదు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ 2 జె. సుబ్రహ్మణ్యంను వనపర్తి ఆర్డీఓగా బదిలీ చేయగా ఆయన స్థానంలో కూడా ఎవరిని నియమించలేదు. అదేవిధంగా నల్లగొండ ఆర్డీఓగా మార్చి 2వ తేదీన బాధ్యతలు తీసుకున్న రాజ్యలక్ష్మిని హెచ్ఎండిఏ కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్డీవో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పి. అమరేందర్‌ను నియమించారు. నల్లగొండ ఆర్డీవో రవిని వరంగల్ స్పెషల్ కలెక్టర్ పిఏగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయన స్థానంలో హెచ్ఎండిఏ ఓ ఆర్ ఆర్ స్పెషల్ కలెక్టర్ పీఏగా పనిచేస్తున్న వై. అశోక్ రెడ్డిని నియమించారు. అదేవిధంగా దేవరకొండ ఆర్డిఓ బి. శ్రీరాములు గోదావరిఖని ఎస్‌డీసిఎల్ఏ కు బదిలీ చేయగా ఆయన స్థానంలో ఎస్. రమణారెడ్డిని నియమించింది.

అర్హులైన దళితులకు అంబేద్కర్ అభయహస్తం అందేలా చూడాలి



- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అర్హులైన దళితులకు అంబేద్కర్ అభయహస్తం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు.ఎస్సీ వర్గీకరణ తొందరగా అమలు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో 2000 నుండి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ అప్పటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్సీ ఉపకులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు కల్పించడం వల్ల మాదిగలకు న్యాయం జరిగిందంటూ ఇప్పుడు కూడా సుప్రీంకోర్టు తీర్మానం ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ తొందరగా చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకుజానయ్యమాదిగ ,సూర్యాపేట నియోజకవర్గం ఇన్‌చార్జి చింత సెదులు మాదిగ, జిల్లాప్రధాన కార్యదర్శి గూడపురి ఉపేందర్ మాదిగ, చిన్న పంది నాగరాజు చింత సైదులు, వెంకట్, హమ్మయ్య,చింత సైదులు, పాముల గురుమూర్తి, చింత చంటిబాబు, కనుకు పవన్, రాజేష్, తరుణ్ ,మహేష్,నాని,ఏర్పుల అబ్బయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాను పునరుద్ధరించాలి

నవ తెలంగాణ -నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో నెలకొన్న నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి స్థానిక పుర చైర్మన్ రజిత శ్రీనివాస్ సూచించారు. బుధవారం ఆ వార్డులో నీటి సరఫరా పునరుద్ధరణకు చేపడు తున్న పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

నవతెలంగాణ-మోతే



ఒక లక్ష్యంతో పని చేస్తూ, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ముందుగా డీఎస్పీ శ్రీధర్ రెడ్డి , సీఐ రామకృష్ణారెడ్డి ఎస్పీకి స్వాగతం పలికారు. తదనంతరం గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సేవలు పౌరులకు నేరుగా అందించాలన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని కోరారు. కేసులు పెండింగ్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు . పోలీసు పెరడ్ ను టర్న్ అవుట్ కిట్లులను డైరీ రిజిస్టర్లు సంబంధిత రిజిస్టర్లు పరిశీలించారు. కార్యక్రమంలో కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు ,మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ,స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీకొని ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-నిడమనూరు

ప్రమాదవశాత్తు కారు, బైక్ ఎదురుదురుగా ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన సోమవారం రాత్రి మండల పరిధిలోని వేంపాడ్ శివారు వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలంలోని మునగ బావిగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన మొగిలయ్య నాశనబోయిన బొర్రయ్య ఇద్దరు కూలీలు హాలియాలో పనులు ముగించుకొని తమ ద్విచక్ర వాహనం పై ఇంటికి వెళ్తుండగా మిర్యాలగూడ నుండి హాలియా వైపు వస్తున్న కారు ఢీకొని బైక్ ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108కి సమాచారం అందించడంతో మిర్యాలగూడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనస్థలానికి చేరుకున్న ఎస్.ఐ గోపాల్ రావు రోడ్డు పై రాకపోకలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ని నియంత్రించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లైంగిక వేధింపులు నివారణ నిషేధ చట్టం పై అవగాహన

నవతెలంగాణ-కోదాడరూరల్



పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నివారణ నిషేధచట్టంపై అవగాహనా కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జీవీ మాల్‌లో సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పని ప్రదేశంలో మహిళలకు ఇటువంటి ఇబ్బందులు కలిగిన లైంగిక వేధింపులకు గురైతే వెంటనే పిర్యాదు చేయాలన్నారు.ప్రతి మహిళా సంతోషంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా పని చేసుకోవాలని, అప్పుడే మహిళా సాధికారత సాధించినట్టు తెలిపారు.ఎక్కడైతే పదిమంది లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేస్తారో అక్కడ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆ కమిటీ ద్వారా మహిళా తన స్వేచ్ఛ కాపాడబడుతుందన్నారు.ప్రతి మహిళా కుటుంబ సభ్యులతో వేధింపులకు గురైతే వెంటనే సఖీ టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చున్నారు.మహిళల కోసం 24 గంటలు సఖీ సెంటర్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీవీ మాల్ మేనేజర్ సాయికుమార్, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్ , జీవీ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వికలాంగులందరికీ పరికరాలను అందజేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలో అర్హులైన వికలాంగుల అందరికీ అవసరమైన పరికరాలను అందజేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కోరారు. సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజుల నుంచి తమకు అవసరమైన పరికరాల కోసం ఎదురుచూస్తున్న మోతే మండల కేంద్రానికి చెందిన వికలాంగులకు సంక్షేమ శాఖ అధికారితో మాట్లాడి సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి ట్రై సైకిల్స్ మంజూరు చేయించడం శుభ పరిణామం అని రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లాలో వికలాంగులకు ఏ పరికరం అవసరం ఉన్న సహకారం అందించేందుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా కమిటీ పక్షాన ముందంజలో ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం మోతే మండల నాయకులు పేరెల్లి బిక్షం, కొండ రేణుక, కొండ చంద్రయ్య, వడగళ్ల నరసయ్య, సయ్యద్ ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ వనం సందర్శించిన బౌద్ధ గురువులు



నాగార్జునసాగర్ :నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధ వనాన్ని సోమవారం వివిధ బౌద్ధ విహారాలకు చెందిన బౌద్ధ గురువులు సందర్శించారు. సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహారలో నిర్వహించిన చీవర దాన వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బుద్ధవనం మెంటార్ చెన్నూరి ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో బౌద్ధ గురువులు, బౌద్ధ భిక్షువులు, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు బుద్ధవనాన్ని సందర్శించారు. ముందుగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బుద్ధ వందనం సమర్పించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జాతక పార్కు, స్తూప పార్కు, అవకాన బుద్ధ ధ్యానవనం సందర్శించారు. మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బౌద్ధ సంప్రదాయబద్ధంగా ప్రార్థనలు నిర్వహించి ధ్యానం చేశారు. వీరికి బుద్ధ వనం విశేషాలను బుద్ధవనం మెంటార్ అంజనేయ రెడ్డి తెలియజేశారు. బుధవనం సందర్శించిన వారిలో అస్సాం బర్వా కియాల్ బుద్ధ విహార బౌద్ధ గురువు ఎటిక మహాతేరో, బెంగుళూరు మహాబోధి బుద్ధ విహారానికి చెందిన ఆనంద్, బుద్ధ దత్త ,సంఘ పాల, బుద్ధ పాల బంతేలు ఉన్నారు. వీరితోపాటు బుద్ధవనం స్తపతి హరి ప్రసాద్, బుద్ధవనం డిజైన్ ఇన్చార్జి శ్యాంసుందర్రావు, స్థానిక గైడు సత్యనారాయణ, సూపర్వైజర్ విష్ణు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మోటకొండూర్

మోటకొండూర్ మండలంలోని దిలవర్పూర్, ఇక్కుర్తి ఐకేపీ వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చైతన్యరెడ్డి ప్రారంభించారు.ధాన్యం కొనుగోలు నిర్వహించడానికి తీసుకున్న చర్యలను పరిశీలించారు.కొనుగోలు ఆలస్యం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఇబ్బందికి గురికాకుండా వారికి కలిపించే సౌకర్యాలను కల్పించాలని మార్కెట్ సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు పచ్చిమట్ల మదార్‌గౌడ్, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పరారవుతున్న ఖైదీని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి సబ్‌జైలు రిమాండ్ ఖైదీ భువనగిరి ప్రభుత్వాస్పత్రి నుండి పరార్ అవుతుంటే జైలు సిబ్బంది తిరిగి పట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈనెల 17వ తేదీన భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసులో మహమ్మద్ ఖాజాఖాన్‌ను జ్యుడీషియల్ కస్టడీతో భువనగిరి సబ్ జైల్ తరలించారు.22వ తేదీన మెడికల్‌చెకప్ నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లిన సమయంలో పోలీసుల కళ్ళు కప్పి అక్కడనుండి తప్పించుకున్నాడు. వెంటనే జైలు సిబ్బంది గమనించి తిరిగి పట్టుకున్నారు. ఈ విషయం బయటకు రాకుండా జైలు సిబ్బంది జాగ్రత్త పడ్డారు. అనంతరం ఖైదీని పట్టుకొని సబ్‌జైలుకు తరలించారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన రైతు బాకీ యాదయ్య (65) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ వారసులకు రూ.30,000 చందుపట్ల బ్యాంకు తరపున పీఏసీఎస్ బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీ నర్సింహారెడ్డి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో సంఘం డైరెక్టర్లు పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ, బోడ సంజీవ, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కాల్వకట్ట రోడ్లను బాగుచేయాలి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి సమీపంలో వున్న ఎన్ఎస్పీ కాల్వ కట్టల రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని కాంగ్రెస్ నాయకులు వుప్పుల జానికిరెడ్డి. మునగాల తాజా మాజీ ఎంపీటీసీ రజితారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ ఏడాదివర్షాలు అధికంగా వుండటంతో కాల్వకు ఇరువైపులా వున్న రోడ్లు బాగా దెబ్బతిన్నా యన్నారు. గుంటల కారణంగా పంట నూర్పిడి యంత్రాలు పొలాల వద్దకు రాలేక పోతున్నాయని చెప్పారు.వరిపంటలు కోతకు వస్తున్న సమయంలో ట్రాక్టర్లపై ధాన్యం రవాణా చేయటం కష్టంగా మారిందన్నారు. చేతి కొచ్చిన పంటలను మార్కెట్‌కు తరలించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల ఇక్కట్లను గమనించి వెంటనే రహదారిని మరమ్మతులు చేసే విధంగా ఎన్ఎస్పీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు వుప్పుల కోటిరెడ్డి, నవీన్, రాకేష్, పాల్గొన్నారు.

ఆలేరు మార్కెట్‌చైర్‌పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రేణిగుంట ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మెన్ చైతన్య మహేందర్‌రెడ్డిని తొలిసారిగా రాజపేట మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు కరాటే బాలు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాండవుల బసవయ్య, ఇంజన్ నరేష్, బొద్దుల నగేష్, పోసికొండ మధు, సంఘి నరసింహులు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకుడు జంపాల పాండు మృతి చెందగా సోమవారం ఆయన మృతదేహానికి ఆపార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి చిగురుల లింగం, రఘునాథ్‌పురం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి రచ్చ నర్సింహులు, దస్తగిరి పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌గా సుదర్శన్



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌గా వై.సుదర్శన్ సోమవారం బాధత్యలు స్వీకరించారు. గతంలో కమిషనర్ గా పనిచేసిన భాస్కర్ రెడ్డి నాగారానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాదు నుండి సుదర్శన్ కమిషనర్‌గా బదిలీపై దేవరకొండకు వచ్చారు. మున్సిపల్ అసిస్టెంట్‌ఇంజనీర్ రాజు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణం

నవతెలంగాణ-నకిరేకల్



సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని శ్రీ సత్యసాయిమందిర ఆవరణలో దేవతా మూర్తుల కల్యాణంలో భాగంగా సోమవారం శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిరం అధ్యక్షుడు గర్రె శ్రీనివాస్, సత్యసాయి సేవా సమితి రాష్ట్ర అద్యక్షుడు పి.వెంకట్రావ్, పుట్ట పర్తి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, పెదపాడుకు చెందిన బ్రహ్మశ్రీ కరెడ్ల సూర్యనారయణ, శిష్ణ చంద్రశేఖర్, ప్రోగాం కోఆర్టినేటర్ జంధ్యాల గౌరీ నాథ శాస్త్రీ, సత్యసాయి సేవా సమితి జిల్లా అద్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాస్, మిట్టపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై అవగాహనా కార్యక్రమం

అర్వపల్లి : మండల సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులకు టాబ్ ఆపరేటర్ లకు ధాన్యం కొనుగోళ్లపై సోమవావరం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జే .శ్రీనివాసులు,మండల వ్యవసాయ అధికారి ,ఏపీఎం మల్లేష్,ఏఇఓ సత్యం శోభారాణి , సీసీలు, కమిటీ సభ్యులు,వీఓలు పాల్గొన్నారు.

రామచందర్‌నాయక్‌కు రెండు మెడల్స్

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని ప్రశాంతపూరి తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ రామచందర్ నాయక్ ఆదివారం గుంటూరులో స్విమ్మింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అమాటేర్ ఆక్వాటిక్ అసోసియేషన్ వారి సౌజన్యంతో నిర్వహించన 5వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ ఛాంపియన్షిప్ ఈత పోటీల్లో పాల్గొని రెండు మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా రామచందర్ నాయక్ మాట్లాడుతూ బట్టర్ ఫ్లై విభాగంలో సిల్వర్ మరియు బ్యాక్ స్ట్రోక్ విభాగంలో కాంస్యం మెడల్స్ ను గెలుపొందానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కల్నల్ ఎస్ ఎం చంద్రశేఖర్ మెడల్స్ ని అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత పూరి తండా గ్రామ మాజీ సర్పంచ్ బంగారి జగన్ నాయక్, ఉపసర్పంచ్ పరమేష్, గ్రామ పెద్దలు దేశ్యా నాయక్, కిషన్ నాయక్, పాండు, రాజశేఖర్, మల్లేష్ ,నరేష్ పలువురు రామచందర్ నాయక్ కు అభినందించారు.

అవకాశవాద రాజకీయాలను నియంత్రించే శక్తి కమ్యూనిస్టులకే ఉంది

నవతెలంగాణ-చిట్యాల



అవకాశవాద, అరాచక రాజకీయాలు నియంత్రించే శక్తి కమ్యూనిస్టులకే ఉన్నదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. మండలంలోని వట్టిమర్తి, వనిపాకల గ్రామాలలో సోమవారం జరిగిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలలో ఆయన మాట్లాడారు. చట్ట సభలలో కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు తక్కువగా ఉన్నందున ప్రజల తరపున మాట్లాడే గొంతు వినిపించటక పోవడం వల్ల పేద, మధ్యతరగతి, రైతు, మహిళా, కార్మిక వర్గాల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు రాచకొండ శ్యాంసుందర్, గుడిసె లక్ష్మీనారాయణ, మేడి పాపయ్య, గునగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను, కొంపల్లి రమేష్, సిరిపంగి యాదయ్య, నర్రా బిక్షం రెడ్డి,మిర్యాల నరేందర్, యాదయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత ఆరోపణలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ కక్షతో వ్యక్తిగత ఆరోపణతో కొత్త సంస్కృతికి తెర లేపుతున్నాడని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.నిత్యం ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కేటీఆర్ రాజకీయంగా ఎదుర్కోలేక ఆయన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి సీఎం ప్రయత్నిస్తున్నా డన్నారు.కేటీఆర్ బావమరిది పాకాల రాజేందర్ తన నూతన గృహ సందర్భంగా బంధువులతో ఫంక్షన్ చేసుకోవడాన్ని డ్రగ్స్ రేవు పార్టీ అనే చిత్రీకరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రజల సమస్యలు పరిష్కారం చేయలేని ప్రభుత్వం ఇటువంటి దాడులకు దిగు తుందన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ బీసీ గురుకుల విద్యాలయంలోని విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో సోమవారం కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఆర్‌బిఎస్ కే ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేస్తున్నట్లు తెలిపారు .ఇందులో భాగంగా సోమవారం బిసి స్కూల్లోని 900 మందికి విద్యార్థులకు పంటి పరీక్షలు నిర్వహించగా 60 మందికి కట్టి అద్దాలు అవసరమైనట్టు వారికి త్వరలోనే ఉచితంగా కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, ప్రదీప్ ,ఏటీపీ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నేటి నుండి వచ్చే నెల ఐదవ తేదీ వరకు ఆసరా పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్ దారులు సూచించిన తేదీలోగా సంబంధిత తపాలా శాఖలో పింఛన్లను పొందాలని పేర్కొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షునిగా శిగ శ్రీను నియామకం

నవతెలంగాణ-నకిరేకల్



అఖిలభారత అసంఘటిత కార్మికులు ఉద్యోగుల కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షునిగా నకిరేకల్ పట్టణానికి చెందిన సిగ శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీనుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్ష పదవి నియామకానికి సహకరించిన నాయకులకు శిగ శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. శ్రీను నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రిని కలిసిన గంగాధర్‌రావు

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి స్థానిక కాంగ్రెస్ నాయకులు, బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు కలిశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ప్రభుత్వాస్పత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మంగళపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ నరసింహారావు జ్ఞాపకార్థం కుమారుడు, అల్లుడు ఎన్. రమాదేవి-రామ్మోహన్ రావు వారి కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డా.వై.మోహన్ రెడ్డి, డా .వీరబ్రహ్మం, డా.సూర్యకుమార్ , కె.పాపి రెడ్డి, వై. యాదగిరిరెడ్డి, కే.లక్ష్మీనారాయణ రెడ్డి, సత్యనారాయణ, తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు, సంధినేని వెంకటేశ్వరరావు, గుండ్లపల్లి నారాయణ, పద్మజ, రఘునమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యానికి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కేతెపల్లి

లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చీకటి గూడెం గ్రామంలో 65 నెంబర్ జాతీయ రహదారి వెంట ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చీకటి గూడెం గ్రామానికి చెందిన దిడ్డి మల్లేశం తండ్రి రామలింగయ్య(53)చీకటి గూడెం హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన గల లారీ పార్కింగ్ యార్డ్ నందు నైట్ వాచ్మెన్‌గా విధులకు హాజరై అక్కడ రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో పార్కింగ్ యార్డ్‌లో మంచం వేసుకొని పార్కింగ్ యార్డ్ కాపలాగా పడుకున్నాడు. అక్కడికి పార్కింగ్ నిమిత్తం వచ్చిన లారీ డ్రైవర్ రొంపి కుంట్ల శివ తన లారీను ఎన్ హెచ్-65 రోడ్డు నుండి వెనకకు తీసుకుంటూ నిద్రిస్తున్న మల్లేశం మీదుగా వెళ్లనిచ్చాడు. దీంతో మల్లేశం అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం తర్వాత మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివతేజ తెలిపారు.

నవచేతన బుక్ సమితి మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోనే ఎన్ఎస్పి క్యాంపు లైబ్రరీ వద్ద నవచేతన బుక్ సమితి మొబైల్ వాహనాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందుడితో కలిసి వాహనాన్ని ప్రారంభించారు. పుస్తకాలు చదివిన ప్రతి ఒక్కరూ విజ్ఞానవంతులవుతారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు మాజీ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి సీపీఐ మండల కార్యదర్శిలు ఎండి సయ్యద్, ధీరావత్ లింగా నాయక్, దళిత సంఘం నాయకులు వలపట్ల వెంకన్న, నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

నవతెలంగాణ-అడ్డగూడూరు

విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం డీ రేపాక గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు,కృషి యూత్ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రేపాక (డి) గ్రామంలో ఆదివారం రాత్రి మహాత్మా గాంధీ విగ్రహం పైన గుర్తుతెలియని దుండగులు దాడి చేశారని తెలిపారు. ఇలాంటి దారుణమైన చర్యలు ఎవరైతే చేస్తున్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి అసాంఘిక చర్యలు ఎట్టి పరిస్థితుల్లో సహించబడవని ఇకపై ఇలాంటి చర్యలు చెయ్యాలనుకున్న దుండగులకు కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

వికలాంగ బాలునికి వీల్ చైర్ ఇప్పించిన సామాజిక కార్యకర్తలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామానికి చెందిన నెమిల గణేష్ (8) పుట్టుకతోనే శారీరక వికలాంగునిగా ఉన్నాడు. 2020 సంవత్సరంలో 70 శాతం శారీరక వికలాంగునిగా డాక్టర్ ధృవీకరణ పత్రం కలిగి ఉన్నాడు. కానీ ఇంతవరకు గణేష్ కు వికలాంగుల పింఛన్ రావడం లేదని, కనీసం కూర్చోవడానికి వీల్ చైర్ కూడా అధికారులు అందించకపోవడంతో బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్, సామాజిక కార్యకర్తలు ఎం డి ఇంతియాజ్, గడ్డం సత్యనారాయణ, ఎం డి ఫసీయొద్దీన్ , ఎండీ ఇస్తియాక్, పాక జహంగీర్ లు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే వెంటనే స్పందించి వికలాంగ బాలుడు నెమిలే గణేష్ కు తక్షణమే వీల్ చైర్ ఇవ్వాలని డి డబ్లూఓ ను ఆదేశించారు. వికలాంగ బాలుడు గణేష్ కు వీల్ చైర్ అందజేసిన కలెక్టర్ కు సామాజిక కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ర్ , క్లూస్ టీమ్ వారు క్రైమ్ సీన్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిమెంట్ బెంచిల బహుకరణ

నవతెలంగాణ-అడ్డగూడూరు

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి డా పద్మజా సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడ హైదరాబాద్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం కొరకు 6-సిమెంట్ బెంచీలను బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రవీణ్ కుమార్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి,కరిపే నర్సింగ్ రావు, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ నరసయ్య, మ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల సదనం సంఘటన దాచిపెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణి లో కలెక్టర్ కు పిర్యాదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 14 న భువనగిరి బాలసదనం లో జరిగిన సంఘటనను వారంరోజుల పాటు దాచి పెట్టిన ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే కు బాలల హక్కుల కార్యకర్త కొడారి వెంకటేష్, హైమన్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షులు ఎం డి ఇస్తియాక్, సామాజిక ఉద్యమ నాయకులు పాక జహంగీర్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలసదనం లో జరిగిన సంఘటన డి సి పి ఓ, సిడబ్ల్యుసి చైర్మన్, బాలసదనం సూపరింటెండెంట్ లకు అదే రోజు తెలిసినా, అట్టి విషయాన్ని బయటకు పొక్కకుండా ఉద్దేశ్యపూర్వకంగానే వారం రోజుల పాటు దాచి పెట్టారని వారు ఆరోపించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు ,బాలల పరిరక్షణ సమితి చైర్మన్ జయశ్రీ, బాలసదనం సూపరింటెండెంట్ లలిత లను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బాలికకు జరిగిన అన్యాయాన్ని బయటకు రాకుండా, మెడికల్ సాక్ష్యాధారాలు లేకుండా అధికారులు ప్రయత్నం చేసారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సంబంధిత అధికారులను విధులనుండి తొలగించాలని వారు కలెక్టర్‌ను కోరారు.



ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్టేట్ మిషన్ కో-ఆర్డినేటర్ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి,భువనగిరి పురపాలక సంఘ పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను సోమవారం సందర్శించారు.ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను స్వాతి సంభావన సంఘం వారు, యూసఫ్ నగర్ సంఘ బంధం బట్టు సావిత్రి, బట్టు పూర్ణలతకు రూ.10.00 లక్షలు మెప్మా వారి సహకారంతో బ్యాంకు లోను మంజూరు ఇప్పించారు. ఆ తదుపరి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లో భాగంగా క్యాంటీన్ ను న్యూ బస్టాండ్ దగ్గర సందర్శించి వారిని తగు వివరములు అడిగి వారి యొక్క వ్యాపారం ఏ విధంగా నడుస్తుందో అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించి ఇందిరా మహిళా శక్తి గురించి మనం చేయాల్సిన విధులను గురించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అర్బన్ పీడీ శ్రీ రమేష్ బాబు గారు, మెప్మా అధికారులు, సిబ్బంది ఆర్పీలు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేయడం మర్చిపోలేని అనుభూతి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- ముగిసిన అధికారుల బృందం అధ్యయనం
- అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్న అధికారులు
- కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలను వివరించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఐఏఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర సర్వీసుల ఉద్యోగాలలో శిక్షణ పొందే అధికారులకు గ్రామస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధ్యయనం చేయడం వారు సర్వీస్ లో ఉన్నంతకాలం మర్చిపోలేని అనుభూతిగా మిగిలిపోతుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. భవిష్యత్తు పరిపాలనలో అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసుల అధికారులకు గ్రామాల అధ్యయనం బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అఖిలభారత సేవలు, కేంద్ర సర్వీస్ లకు సంబంధించిన అధికారుల బృందం ఈనెల 21 నుండి 28 వరకు నల్గొండ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై అధ్యయనానికి వచ్చిన విషయం తెలిసిందే. కాగా సోమవారంతో వీరి అధ్యయనం ముగియగా, జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వారి అధ్యయన అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ వారి అధ్యయనంలో అనుభవాలను విన్న ఆనంతరం ఆయన ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యకమాలను అమలు చేస్తున్నాయని వాటిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వల తరపున ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా దారిద్రరేఖకు దిగవనున్న వారికి బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం రూపాయికే కిలో బియ్యాన్ని ఇస్తున్నదని, జనవరి నుండి సన్నబియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. భూములకు సంబంధించి గతంలో ధరణి పోర్టల్ ఉండేదని, రికార్డులు సరైనవిగా లేకపోవడం వల్ల లోప భూఇష్టం కారణంగా నూతన ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో దేవరకొండ, నందికొండ మున్సిపాలిటీలు నూతనంగా వెలిసిన మున్సిపాలిటీలు అయినప్పటికీ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు యాజమాన్య హక్కులు లేవని, వాటిని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ లేదని, తాసిల్దార్ ఆన్లైన్ ద్వారా భూముల అంశాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శి అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇతర అంశాలను చూసే వ్యక్తిగా ఉంటున్నారని వెల్లడించారు. గ్రామంలో వైద్య ఆరోగ్య విషయాలను అంగన్వాడి, ఆశ కార్యకర్తలు చూస్తుండగా, విద్య లో భాగంగా ప్రతి గ్రామంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు ఉంటారని, గ్రామపంచాయతీ నోడల్ ఏజెన్సీగా ఉంటుందని తెలిపారు. ఎవరైనా మహిళ గర్భవతి అయినప్పటి నుండి ప్రసవానంతరం బిడ్డకు ఆరు సంవత్సరాలు వచ్చే వరకు ప్రభుత్వమే వారి ఆరోగ్య సంరక్షణ బాధ్యతను తీసుకుంటుందని, బిడ్డకు వ్యాక్సినేషన్ సైతం ఇస్తుందని తెలిపారు. ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా రక్షిత మంచినీటిని ప్రభుత్వం అందిస్తున్నదని, ప్రతి మనిషికి ప్రతిరోజు 100 లీటర్ల రక్షిత మంచినీరు అందించేలా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలు మంచి పథకాలని, రైతు భరోసా కింద ఎకరాకు పదివేల రూపాయలు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, అలాగే కౌలు రైతులకు సైతం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. రైతు బీమా కింద ఎవరైనా రైతు చనిపోతే 10 నుండి 15 రోజుల్లోనే చనిపోయిన రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమాను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు గ్రామ, మండల స్థాయిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని ఆయన కేంద్ర సర్వీసుల బృందం అధికారులకు వివరించారు. సమావేశ అనంతరం గ్రామాల అధ్యయనానికి వచ్చిన అధికారులను జిల్లా కలెక్టర్ శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు.స్థానిక సంస్థల అతను కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, నల్గొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, ఇతర అధికారులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



వంద పడకల ఆస్పత్రి ఏర్పాటయ్యేనా?

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరుప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, 1990 సంవత్సరం నాటి నుండి, ఆలేరు పరిసర ప్రాంత ప్రజలు, ప్రజల చేత ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యేలను, ఆయా ప్రభుత్వాలను కోరుతూనే ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు డిమాండ్ రోజురోజుకు పెరిగిన పెరుగుతూనే ఉంది. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తక్షణమే ఏర్పాటు సిపిఐఎం, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసనలు చేశారు. కలెక్టర్కు స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. మండల పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వేలాదిగా వస్తు ఉన్నప్పటికీ , ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి సరిపోవడం లేదని, వస్తున్న రోగులకు వైద్య సేవలు అందజేసేందుకు సిబ్బంది కొరత ఉందని, వివిధ రకాల రోగులకు చేసే వైద్య పరీక్షలకు సంబంధించిన నిపుణులు అందుబాటులో లేకపోవడం వలన ప్రైవేటు ఆస్పత్రులలో వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. అనిస్తీసియా వైద్యుడు,సిబ్బంది నియమించకపోవడం వలన లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికీ ఐసీయూ సెంటర్ ప్రారంభం నోచుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉండటం వలన, రోడ్డు ప్రమాదాల బారిన పడ్డటువంటి ప్రయాణికులు చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నా, ప్రాథమిక చికిత్స చేసి, ఇతర ఆస్పత్రి పంపించాల్సిన వస్తుందని ,ఐ సి యూ సెంటర్ అందుబాటులోకి వస్తే అత్యవసర సేవల ద్వారా ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడవచ్చుని, ఎమ్మెల్యే బీర్లా ఐలయ్యను ప్రజలు కోరుతున్నారు.

'హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై నిందలా'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గడచిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నందుకే, ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్‌కి చెందినవారు నిందలు వేస్తున్నారని,ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రైతులకు రైతుబంధు ఇవ్వాలని, రుణమాఫీ చేయమని, ఇచ్చిన హామీలు అమలు చేయమన్నందుకు, ప్రజలను తప్పుదో పట్టించేందుకే కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ ఓర్వలేక కాంగ్రెస్ , బిజెపి పార్టీలు ఏకమై విమర్శిస్తున్నారన్నారు. గృహప్రవేశం పురస్కరించుకొని , ఇంట్లో దావత్ చేసుకుంటున్నా సందర్భంగా రాజకీయ కుట్ర జరిగిందన్నారు. ప్రతి అంశం ప్రజలు గమనిస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు పెద్ద ఎత్తున ఖండించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పై ఓటుకు నోటు నుండి మొదలుకొని ,చెప్పలేని అనేకం ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు పాటుపడిన కేటీఆర్ ను, అభాస్ పాల్ చేయడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలుసుకొని, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.